మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి, వైస్ చైర్మన్ లత విజేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ 22 మంది టీఆర్ఎస్ కౌన్సిలర్లు శుక్రవారం కలెక్టరేట్‌లో ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 7వ వార్డ్ కౌన్సిలర్ బోయిని విజయలక్ష్మి శేఖర్ మాట్లాడుతూ సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, వైస్ చైర్మన్ లత విజేందర్ రెడ్డి ఒంటెత్తు పోకడలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అందరి ఏకాభిప్రాయంతో అవిశ్వాస తీర్మానాన్ని పెట్టాల్సి వస్తోందన్నారు. తాము పార్టీకి వ్యతిరేకం కాదని, కేవలం చైర్మన్, వైస్‌చైర్మన్ వ్యవహార శైలి కారణంతో ఈ దుస్థితి వచ్చిందన్నారు. మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆశీస్సులు తీసుకుంటామన్నారు. కౌన్సిలర్లు విష్ణువర్ధన్, అశ్విన్ కుమార్, కొత్తపల్లి శ్రీకాంత్, సమీ డిడి విజయలక్ష్మి, జీవి వీణ శ్రీనివాస్ అజ్జు సిహెచ్ స్వప్న లక్ష్మణ్ ఉన్నారు.

1

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం 4 ఫిబ్రవరి 2023

ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ



నవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో శుక్రవారం డ్రైవర్లకు తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలన్నారు. ప్రేమ, అనురాగం, ఆప్యాయతతో పలకరించాలన్నారు. మనసు డ్రైవింగ్ మీద ఉండాలన్నారు. మన పిల్లలు మన భవిష్యత్తు బాగుండాలంటే ఏ ఆలోచన పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయాలన్నారు. డిపో మేనేజర్ మల్లేషయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలన్నారు. ఇందుకుగాను డ్రైవర్లు ఎలాంటి కలత చెందకుండా డ్రైవింగ్ చేయాలన్నారు. ఈ శిక్షణ మూడు రోజులు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సహాయక మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఎస్.టి.ఐ నందు లాల్, మెకానికల్ ఇంజనీర్ ధనుంజయ్ పాల్గొన్నారు

అర్హులకు పోడుహక్కులు

- సంగారెడ్డిలో 3,093, మెదక్‌లో 4,015 దరఖాస్తులు
- గ్రామ సభల్లో అన్నింటికీ ప్రతిపాదనలు
- ఎస్‌డీఎల్‌సీలో గిరిజనేతరుల తిరస్కరణ
- ఆన్‌లైన్‌లో ఆప్షన్ లేదంటున్న అధికారులు
- సంగారెడ్డి జిల్లాలో 1,130 మంది, మెదక్‌లో 59 మందికి క్లియర్



పోడు భూములు సాగు చేసుకుంటున్న అర్హులకు హక్కు పత్రాలిచ్చేందుకు అధికారులు సిద్ధం చేశారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తుల్ని గ్రామ, డివిజన్, జిల్లా స్థాయి కమిటీల్లో పరిశీలించారు. ఆన్‌లైన్‌లో ఆప్షన్ లేనందున గిరిజనేతరుల దరఖాస్తుల్ని తిరస్కరించారు. గిరిజన సాగుదారుల్లోనూ అర్హులైన వారికే పట్టాలివ్వాలని జిల్లా కమిటీ ఎంపిక చేసింది. సంగారెడ్డి జిల్లాలో ఫైనల్ దశలో ఉండగా మెదక్‌లో మరో సారి పున పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలిచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. హక్కు పత్రాలిచ్చేందుకు గ్రామ, సబ్ డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలను వేసి దరఖాస్తుల్ని పరిశీలించి అర్హుల్ని గుర్తించాలని నిర్ణయించింది. ఈ మేరకు సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో మంత్రి హరీష్‌రావు అధ్యక్షతన సమావేశం జరిపి ఎంపిక ఎంపిక చేసే ప్రక్రియను మొదలుపెట్టారు. సంగారెడ్డి జిల్లాలో 11 మండలాల్లో పోడు భూములున్నాయి. ఆ మండలాల్లో 3,903 మంది రైతులు 3,451 ఎకరాల్ని సాగు చేసుకుంటున్నామని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. మెదక్ జిల్లాలో 85 గ్రామాలు, 140 ఆవాస గ్రామాల నుంచి 4,015 మంది రైతులు 4,606 ఎకరాల పోడు భూములు సాగు చేసుకుంటున్నామని దరఖాస్తు చేశారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తుల్ని గ్రామ స్థాయి కమిటీలు పరిశీలించాయి.

గిరిజనేతరుల తిరస్కరణ

పోడు భూముల్ని సాగు చేసుకుంటున్న గిరిజనేతరులను పక్కన పెట్టారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తుల్ని పరిశీలించి అర్హులుగా ప్రతిపాదించేందుకు ఆన్‌లైన్‌లో ఆప్షన్ లేకపోవడంతో సబ్ డివిజన్ స్థాయిలోనే గిరిజనేతరుల దరఖాస్తుల్ని తిరస్కరించారు. సంగారెడ్డి జిల్లాలో 1,130 మంది గిరిజనులు 1,770 ఎకరాల్ని [illegible] చేసుకుంటున్నట్లు గ్రామ స్థాయి కమిటీలో గుర్తించారు. 312 మంది గిరిజనేతరులు 509.20 ఎకరాల్ని సాగు చేసుకుంటు న్నట్లు గుర్తించారు. గ్రామ సభలో ఆమోదించి వచ్చిన ప్రతిపాదనలల్లో గిరిజనేతరులైన రైతుల దరఖాస్తుల్ని సబ్ డివిజన్ స్థాయి కమిటీ తిరస్కరించింది. గిరిజనేతరుల్ని ఏఏ ప్రాతిపాదికన అర్హులుగా గుర్తించాలనే విషయాల గురించి ఆన్‌లైన్‌లో ఆప్షన్ ఇవ్వలేదు. అందుకే సబ్ డివిజన్ స్థాయి కమిటీలు గిరిజనేతరుల్ని పక్కన పెట్టారు. మెదక్ జిల్లాలో వివిధ గ్రామ సభలో 1061 మంది గిరిజనులు, 2954 గిరిజనేతరులు పోడు భూములు సాగు చేసుకుంటున్నట్లు ప్రతిపాదించారు. గ్రామ సభ నుంచి వచ్చిన ప్రతిపాదనల్లో గిరిజనేతరుల దరఖాస్తులన్నిటినీ సబ్ డివిజన్ స్థాయి కమిటీలో తిరస్కరించారు.

మూడు దశల్లో వడపోత

పోడు భూముల్ని సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలిచ్చేందుకు మూడు దశల్లో వడపోత పోయి అర్హుల్ని గుర్తిస్తున్నారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తుల్ని గ్రామ స్థాయి కమిటీ పరిశీలించి సాగుదారుల పేర్లను ప్రతిపాదించాలి. అలా ప్రతిపాదించిన పేర్లను సబ్ డివిజన్ స్థాయి కమిటీ క్షుణంగా పరిశీలించి మార్గదర్శకాల మేరకు అర్హులైన వారి పేర్లను జిల్లా స్థాయి కమిటీకి ప్రతిపాదించారు. గ్రామ స్థాయి కమిటీ గ్రామ సభలు పెట్టి వచ్చిన దరఖాస్తుల్లో 90 శాతం పేర్లను ప్రతిపాదించాయి. సబ్ డివిజన్ స్థాయి కమిటీల్లో మాత్రం అధికారులు, ప్రజాప్రతినిధులు అటవీ హక్కుల చట్టం మార్గదర్శకాల ప్రకారమే సాగుదారుల్ని గుర్తించారు. వారి పేర్లనే జిల్లా కమిటీకి ప్రతిపాదించారు. ఆన్‌లైన్‌లో గిరిజనేతరుల గురించి ఆప్షన్ లేనందునే వాటిని తిరస్కరించినట్లు సంగారెడ్డి, సిద్దిపేట గిరిజనాభివృద్ధి శాఖ అధికారి ఫిరంగి తెలిపారు.

సంగారెడ్డిలో 1,130 మంది, మెదక్‌లో 59 మందికే

మూడు దశల్లో పిల్టర్ చేసిన పిదప సంగారెడ్డి జిల్లాలో గ్రామ సభలు ప్రతిపాదించిన 1130 మంది గిరిజనులు సాగు చేసుకుంటున్న 1770.85 ఎకరాల పోడు భూములకు పట్టాలివ్వొచ్చని సబ్ డివిజన్ స్థాయి కమిటీ జిల్లా స్థాయి కమిటీకి ప్రతిపాదించింది. జిల్లా కమిటీ కూడా ఆ జాబితాను ఆమోదించింది. సంబంధిత ఫైల్స్‌పై జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంతకాలు కాగానే హక్కు పత్రాలు మంజూరు చేయనున్నారు. మెదక్ జిల్లాలో గ్రామ సభల నుంచి 510 గిరిజనులు అర్హులుగా ప్రతిపాదిస్తూ సబ్ డివిజన్ స్థాయి కమిటీకి పంపారు. వాటిని పరిశీలించిన సబ్ డివిజన్ కమిటీ 171 మంది పేర్లను మాత్రమే జిల్లా కమిటీకి పంపింది. వాటిని జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి 59 మంది క్లెయిమ్స్‌ను ఫైనల్ చేసింది. శుక్రవారం కలెక్టర్ రాజర్షిషా పోడు భూములపై సమీక్షించారు. మిగతా దరఖాస్తుల్ని మరో సారి పరిశీలించి దరఖాస్తు దారుల అభిప్రాయాలతో రాతపూర్వక నివేదిక ఇవ్వాలని ఆర్డీఓలను ఆదేశించారు.

సాగుదారులకు న్యాయం చేయాలి



దరఖాస్తు చేసుకున్న అర్హులైన సాగుదారులందరికీ న్యాయం జరగాలి. గిరిజనేతరుల్లో కూడా ఏళ్ల తరబడిగా సాగు చేసుకుంటున్న నిరుపేదలుంటే వారికీ న్యాయం చేయాలి. పాపన్నపేట మండల పరిధిలో ఉన్న పోడు భూముల్ని టేక్మాల్ మండలంలోని ఐదు గ్రామాల గిరిజన రైతులు 510 ఎకరాల్ని సాగు చేస్తున్నారు. సాగులో ఉన్నట్లు ఆర్డీఓ గతంలో సర్వే రిపోర్టు ఇచ్చారు. గిరిజనులకు అవగహన లేక టేక్మాల్ మండలంలోని తమ స్వంత గ్రామాల్లో దరఖాస్తు చేశారు. పోడు భూములు మాత్రం పాపన్నపేట మండలంలో ఉన్నందున అట్టి దరఖాస్తుల్ని అధికారులు పరిశీలించట్లేదు. వాటిని కూడా పరిశీలించి అర్హులకు హక్కు కల్పించాలి.

– ఎ.మల్లేశం, సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



నవ తెలంగాణ-అమీన్‌పూర్

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎల్ఐసీ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ చందు అన్నారు. శుక్రవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బంధం కొమ్ము ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎల్ఐసి అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ బాలరాజు, ఎల్ఐసి ఏజెన్సీ ప్రెసిడెంట్ రామ్ మోహన్ రావు తోపాటు బంధం కొమ్ము ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులకు నమూనా అసెంబ్లీ



నవ తెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం నమూనా అసెంబ్లీ నిర్వహించారు. గవర్నర్‌గా నవనాథ్, ముఖ్యమంత్రిగా వైష్ణవి, స్పీకర్‌గా నందిని, మంత్రులుగా సద్దాం, భావన, భాగేష్, నరేష్, గణేష్, ప్రతిపక్ష నాయకులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు. ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఇచ్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జెడ్పీటీసీ స్వప్న భాస్కర్ మొదటి బహుమతి రూ.2 వేలు, రెండో బహుమతి రూ.1,500, మూడో బహుమతి రూ.వెయ్యి అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాతో సన్మానించారు. ఎంఈఓ మారుతి రాథోడ్, పాఠశాల హెచ్‌ఎం సచ్చిదానందరెడ్డి, సర్పంచ్ తనయుడు శివ స్వామి, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, ఇసాం పటేల్,ప్రవీణ్, మారుతి యాదవ్, శ్రీశైలం పాల్గొన్నారు.

ఆస్తి పన్ను తగ్గించాలని సంతకాల సేకరణ



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

పెరిగిన ఆస్తి పన్నును వెంటనే తగ్గించాలని కోరుతూ బొల్లారం మున్సిపల్ ప్రజలు శుక్రవారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ప్రజలు సంతకాల సేకరణ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకు వెళ్లేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భారీగా పెరిగిన ఆస్తి పన్ను సామాన్యుడు కట్టలేని పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకునేలా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గోపాలమ్మ-వెంకటయ్య, నాయకులు రాములు, వెంకటేష్ , నాగరాజు, జంగి రెడ్డి, లక్ష్మన్ , శ్రీరామ్ తివారీ, నాని, సంతోష్, మున్సిపల్ ప్రజలు పాల్గొన్నారు.


కంటి వెలుగు శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం గ్రామ పంచాయతీ కార్యలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత,సర్పంచ్ పెంటమీది శ్రీనివాస్, ఎంపీటీసీ రాజు, ఎంపీడీఓ రాము కలిసి శుక్రవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సర్పంచ్ శ్రీనివాస్ సూచించారు.ఎఎంసీ డైరెక్టర్ దీటీ రాజు,బీఆర్ఎస్ నాయకులు గణపురం తిరుపతి, వార్డ్ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ గ్రెస్ బాల్ టోర్నమెంట్ ప్రారంభభించిన విషయం తెలిసిందే. శుక్రవారం చాట్లపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులకు క్రికెట్ కిట్, క్రీడా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కావ్య ధర్గయ్య, మండల కో అప్షన్ ఎక్బల్. ఉప సర్పంచ్ అజాం, ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ,గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

పేదలకు ఇళ్లు, స్థలాలు దక్కేవరకూ పోరాటం







- అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేయాలి
- డబుల్ బెడ్ రూం ఇళ్లు పేదలకు దక్కలే
- ప్రభుత్వం ఇంటి జాగలివ్వకపోతే గుడిసలేస్తం
- ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలి
- 9న హైదరాబాద్ ధర్నాకు తరలిరండి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు దక్కే వరకు పోరాటాలు కొనసాగుతాయి. పేదల సమస్యల్ని పరిష్కరించాలన్న చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం దుర్మార్గం. స్థలాలున్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేయాలి. వీటిపైన అసెంబ్లీ సమావేశాల్లో సీఎం కేసీఆర్ స్పష్టమైన ప్రకటన చేయాలి. ఇళ్ల పథకానికి అవసరమైన నిధుల్ని బడ్జెట్‌లో కేటాయించాలి' అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇళ్ల సాధన కోసం సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వందలాది మంది పేదలు దరఖాస్తు కట్టలతో ధర్నాకు తరలివచ్చారు. మండుటెండలో కూర్చొని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలివ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష వైఖరి అనుసరిస్తుందన్నారు. ప్రతిపక్షం కూడా పేదల ఇంటి సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో గొప్పగా చెప్పిన రాజీవ్ స్వగృహా, రాజీవ్ గృహాకల్ప వంటి పథకాలు కాగితాలకే పరిమితమయ్యాయి తప్ప పేదలకు ఇళ్లు దక్కలేదని పేర్కొన్నారు. సంగారెడ్డిలో వందలాది మంది పేదల నుంచి డబ్బులు కట్టించుకుని ఇప్పటి వరకు ఇళ్లు కట్టి ఇవ్వలేదని గుర్తు చేశారు. ఇళు లేని పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం కొద్ది మందికే పరిమితం చేసిందన్నారు. కొద్దిపాటిగా కట్టిన డబుల్ ఇళ్లను కూడా బీఆర్ఎస్ నాయకులు తమకు నచ్చిన వాళ్లకే ఇచ్చుకున్నారన్నారు. పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు అవసరమైన నిధులను ఈ బడ్జెట్‌లోనే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎర్రజెండా ఆధ్వర్యంలో వేలాది మంది పేదలు ఇళ్ల స్థలాల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగా సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి కొండాపూర్‌లో 5 వేల మందికి, సదాశివపేటలో 5800 మందికి ఇళ్ల స్థలాలిచ్చి చేతులు దులుపుకున్నాడన్నారు. ప్రజల ఓట్ల కోసం పట్టాలివ్వడం తప్ప గెలిచి ఇన్నేళ్లు కావస్తున్నా ఆ స్థలాల్లో పేదలకు పొజిషన్ చూపి ఇళ్లు కట్టుకునే ఏర్పాట్లు చేయలేదన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేదల కోసం కాకుండా పెద్దోళ్ల కోసం మాత్రమే పనిచేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో సంపన్నులకు లాభాలు చేకూర్చేలా నిధులు కేటాయించిందన్నారు. పేదలకు ఉపయోగపడే పథకాలకు మాత్రం నిధుల్ని కోతపెట్టి మరింత పేదలు చేసేందుకు పూనుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సంపన్నుల కోసం కాకుండా పేదల పక్షం నిలిచేందుకు ఈ బడ్జెట్‌లో ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం సరిపడ నిధుల్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల నిర్మాణం, స్థలాల మంజూరీ కోసం అవసరమైన నిధుల్ని బడ్జెట్‌లో కేటాయించి అసెంబ్లీలో స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. ఈ నెల 9న హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నా కార్యాక్రమానికి పేదలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల నాయకులు గొల్లపల్లి జయరాజు, బీరం మల్లేశం, బి.సాయిలు, అతిమెల మాణిక్యం, యాదగిరి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గంలో ఎర్రజెండా ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు చేసి వేలాది మంది పేదలకు స్థలాలిప్పించన చరిత్ర ఉందన్నారు. జిల్లాలోని 8 మున్సిపల్ పట్టణాల్లో వేలాది మంది నిరుపేదలు ఇళ్లులేక, స్థలాల్లేక అద్దె ఇళ్లల్లో అరకొర జీవితాలు గడుపుతున్నారన్నారు. చాలీచాలని జీతాలు, కూలీ ఆదాయంతో కుటుంబాల్ని నెట్టుకొస్తున్న మున్సిపల్, హమాలీ, భవన నిర్మాణం, కంపెనీ కార్మికులు, కూలీలకు ఇళ్ల స్థలాలివ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల కోసం జాగలేదున్నయో కావాలంటే తాము చూపిస్తామని తెలిపారు. అధికారులు ఇళ్ల స్థలాల కోసం జాగాలివ్వాలని, లేనిపక్షంలో తామే గుడెసలేసుకుంటామని హెచ్చరించారు. అనంతరం డీటీకి దరఖాస్తులు అందజేశారు. నాయకులు ముత్యాలు, రమేష్, ఖయ్యూం, పెంటయ్య, యాదయ్య, లక్ష్మీనారాయణ, షబ్బీర్, మరియమ్మ, లక్ష్మీ, శ్రీనివాస్, ఎల్లమ్మ, సురేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్: జహీరాబాద్ పట్టణంలో అర్హులైన పెదలందరికి డబుల్ బెడ్ రూమ్, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూవమ్ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో డబల్ బెడ్ రూమ్, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి పేదలతో గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు. ప్రజాసంఘాల పోరాట కమిటీ సిఐటియు, ఐద్వా, కెవిపిఎస్, డివైఎఫ్ఐ, ఆవాజ్ సంఘాల నాయకులు శాంతమ్మ బక్కన్న యాదుల్, సలీం, లక్ష్మీ పాల్గొన్నారు.

నవ తెలంగాణ-పటాన్‌చెరు: పటాన్‌చెరు పట్టణంలో నివసిస్తున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం పటాన్‌చెరులోని జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పటాన్‌చెరులో 30 సంవత్సరాలుగా వేలాది మంది ప్రజలు కిరాయి ఇండ్లలో జీవనం సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2017లో డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని ప్రకటించి ఇప్పటి వరకు పటాన్‌చెరు నియోజకవర్గంలో ఒక్క పేదవాడికి ఇవ్వలేదని మండిపడ్డారు. మండలంలోని బీరంగూడ, కొల్లూరు, పోచారం, ఘనపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అసంపూర్తిగా ఉన్నాయన్నారు. వేలాది మంది ప్రజలు డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నర్సింగ్ రావు, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.













నవతెలంగాణ- కొండాపూర్: అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు రాజయ్య, బాబురావు, రామచందర్ అన్నారు. కొండాపూర్ మండల కేంద్రంలో ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఇంటి స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ప్రమోద్, వాణి, యోహాన్, ప్రణీత్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-సదాశివపేట: పట్టణ పేదలందరికీ సిద్దాపూర్ కాలనీలో గల ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలో కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని, ఇండ్లు ఉన్న వారికే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని, దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. సదాశివపేట పట్టణంలో పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సోఫిదాస్, నర్సింహులు, ఎండి ఖయ్యూం, నాయకులు అశోక్, మల్లేశం, మహేష్, ఆనంద్ రైతు సంఘం మండల కార్యదర్శి భూషణం,కలు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ పెద్ద ఎత్తున పట్టణ పేదలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గుమ్మడిదల: అర్హులైన కార్మిక, కర్షకులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య డిమాండ్ చేశారు. గుమ్మడిదల రెవెన్యూ అధికారులకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ పారిశ్రామిక వాడలతో సహా అన్ని గ్రామాలలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఖాళీ స్థలాలుంటే రూ.ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. శ్రీధర్ రావు మండల కన్వీనర్, భాస్కర్ రెడ్డి, శేఖర్ , సాయిలు ,లక్ష్మణ్ ,రాము, నరేష్, కృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ-కంది: పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు



డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ భూములను కొందరు పెత్తందారులు కబ్జా చేస్తున్నారని, ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని మండలంలోని పేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయించాలని, స్థలం ఉన్నవారికి రూ.3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ దినేష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సుజాత, బి.శేఖర్, మండల ఉపాధ్యక్షులు సి హెచ్. నరసింహులు, నిజాముద్దీన్, సువర్ణ, నవీన, జంగమ్మ, విశాల, అంజత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జోగిపేట: జోగుపేట మున్సిపాలిటీలో అర్హులైన పేదలను గుర్తించి ఇండ్ల స్థలాలు కేటాయించాలని, స్థలం ఉన్న వారికి పట్టాలిచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు చెల్లించాలని సీఐటీయూ అందోల్ మండల కార్యదర్శి డి.విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. లబ్ధిదారుల దరఖాస్తులను తహసీల్దార్ వెంకటేశంకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగిపేట మున్సిపల్‌లో గుడిసెల్లో నివాసముంటున్న పేదలను పట్టించుకోకుండా ఇండ్లు ఉన్నవారికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించారని ఆరోపించారు. జోగిపేటలోని అన్ని వార్డులలో సర్వే చేసి అర్హులను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మానయ్య మల్లమ్మ నిర్మల ఎల్లవ్వ రాములు దుర్గయ్య పాష లలిత కిష్టమ్మ జయమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జిన్నారం: అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య అన్నారు. శుక్రవారం జిన్నారంలో సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ దశరథ్‌సింగ్ రాథోడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ పారిశ్రామిక వాడల్లో అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఖాళీ స్థలాలుంటే రూ.ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య తో పాటు నాయకుల శ్రీధర్ రావు భాస్కర్ రెడ్డి, శేఖర్ సాయిలు, లక్ష్మణ్ ,రాము, కృష్ణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ విగ్రహం వద్ద మాంసపు దుకాణాలు తొలగించాలి

రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

హనుమాన్ విగ్రహం వద్ద మాంసం దుకాణాలను వెంటనే తొలగించాలని రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలు క్రితం హనుమాన్ విగ్రహం వద్ద మాంసం దుకాణాలు తొలగించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు వినతపత్రం అందించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, హిందూ సంప్రదాయమని ప్రకారం హనుమాన్ విగ్రహం వద్ద మాంసం దుకాణాలు నిర్వహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మాంసం దుకాణం తొలగించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఘనంగా సుల్తాన్‌పూర్ మల్లన్న జాతర



నవ తెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జునస్వామి జాతర మహోత్సవంలో శుక్రవారం పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమీన్పూర్ ఎంపీపీ ఈర్ల దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన



నవ తెలంగాణ-న్యాల్‌కల్

రైతులు అధికారుల సూచనలు, సలహాలు తీసుకుని పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ జహీరాబాద్ ఏడీ బిక్షపతి పేర్కొన్నారు. శుక్రవారం చాల్కి గ్రామంలో సాగు చేసిన శనగ, జొన్న పంట చేలను పరిశీలించారు. ఏఈవో మమత, ఆత్మ బిటిఎం చరణ్, రైతులు చంద్రశేఖర్, విశ్వనాథం, తుకారాం, జహీరొద్దీన్ పాల్గొన్నారు.

వంగపల్లిలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని వంగపల్లి గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని సర్పంచ్ గంగి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం ఉచితంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చి కంటి చూపు కనిపించని వారికి కండ్ల అద్దాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని ఆమె తెలిపారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీలోని బాలాజీనగర్‌లో నివాసం ఉంటున్న నిరుపేద పార్వతమ్మ మరణించారు. ఈ విషయం ఎస్ఎంఆర్ సభ్యుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఆమె అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గంతి శంకర్, మచ్చ శ్రీనివాస్, సట్టా రాజు, రాకేష్, రాజు, లోకేష్ బాబు, విష్ణు చారి, కుమార్, మల్లేష్ ,నాగులు, దెయ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు కుటుంబ సభ్యులు నీలం మధుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-సంగారెడ్డి



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని సంగారెడ్డి రూరల్ సీఐ శివలింగం తెలిపారు. జనవరి 29న రాత్రి 9.30 గంటలకు సంగారెడ్డి నుంచి నర్సాపూర్ వైపు వెళ్లే బీటీ రోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తి(30)ని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిందన్నారు. దీంతో అతని తలకు బలమైన గాయాలయ్యాయని తెలిపారు. వెంటనే అతన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించామన్నారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. హనుమాన్ నగర్ సర్పంచ్ నేనావత్ మోహన్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



నవ తెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్‌లోని అజ్రత్ పీర్‌గైబ్ సాహెబ్ దర్గా ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. గ్రామంలోని మాలిపటేల్ ఇంటి నుంచి గంధం ఊరేగించారు. బీఆర్ఎస్ నాయకులు భాస్కర్, శివ స్వామి, ప్రవీణ్, ఇసామ్ పటేల్, జి.నరసింహులు, మకుసూద్ పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందిస్తున్న ప్రభుత్వం



నవతెలంగాణ- గజ్వేల్

రైతులకు సాగునీరు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాజీ కౌన్సిలర్ స్రవంతి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో గజ్వేల్ నియోజకవర్గంలో పాటు ఇతర నియోజకవర్గాలకు మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్‌లతో రైతులకు సాగునీరు అందిస్తున్న ప్రభుత్వానికి రైతుల దీవెనలు ఉన్నాయని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం గజ్వేల్ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ నుండి మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని ఆయన అన్నారు. అదేవిధంగా ఇంటింటికి తాగునీరు అందించి కెసిఆర్ చరిత్రలో నిలిచిపోయినట్లు ఆయన చెప్పారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 6న అసెంబ్లీ ముట్టడి



నవతెలంగాణ పుల్కల్

మిషన్ భగీరథ పథకంలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ పిలుపుమేరకు ఈనెల 6న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షులు కే రాములు, సహాయ కార్యదర్శి వెంకటేశం కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి మంచినీరు మిషన్ భగీరథ పథకం ద్వారా అందిస్తోందన్నారు. మిషన్ భగీరథ పథకంలో సుమారు 1600 మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. వీరికి కనీస వేతనాలు లేక రవాణా చార్జీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు ఈ మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికులకు ఒక్కో జిల్లాలో ఒక్కో రకంగా వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రయాణ చార్జీలు ఇవ్వాలని, ఈఎస్ఐపిఎఫ్ వర్తింపజేయాలని, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు, సేఫ్టీ పరికరాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అరుణ మల్లికార్జున్‌రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అరుణ మల్లికార్జున్‌రెడ్డిను నియమిస్తూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాటా సుధారాణి శ్రీనివాస్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామకపత్రాన్ని శుక్రవారం అరుణ మల్లికార్జున్‌రెడ్డికి అందజేశారు. జహీరాబాద్ పట్టణ అధ్యక్షురాలుగా తాహెర బేగం, జహీరాబాద్ మండల అధ్యక్షురాలుగా జ్యోతి మోహన్, న్యాల్కల్ మండల అధ్యక్షురాలుగా శారదా భాస్కర్ రెడ్డి, కోహీర్ మండల అధ్యక్షురాలుగా ఎంపీపీ కుమారి మాదవి, ఝరాసంగం మండల అధ్యక్షురాలుగా శకుంతల, మొగుడంపల్లి మండల అధ్యక్షురాలుగా మరొని బాయిని నియమించారు. వీరందరినీ జిల్లా అధ్యక్షురాలు సుధారాణి సన్మానించారు. కార్యక్రమంలో జహిరబాద్ పట్టణ మరియు మండల పార్టీ అధ్యక్షులు ఖండం నర్సిములు, పి.నర్సింహారెడ్డి,న్యాల్కల్ మండల అధ్యక్షులు బి.శ్రీనివాస్ రెడ్డి ,మొగుడమ్ పల్లి మండల అధ్యక్షులు మొహ్మద్ మక్సుద్ అహ్మద్, భాస్కర్ రెడ్డీ, సిబివి చైర్మెన్ బిమయ్య, అక్బర్ హుస్సేన్, మల్లికార్జున్ రెడ్డి, హర్షద్ పటేల్, రామ, సుజాత మజి కౌన్సలర్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడుతున్న సబ్ రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేయాలి



నవ తెలంగాణ-చేర్యాల

అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న చేర్యాల సబ్ రిజిస్టర్ కృష్ణయ్యను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చేర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో, చేర్యాల సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కృష్ణయ్య అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, ప్రతి రిజిస్ట్రేషన్‌లో, వీరాసత్ మోటేషన్ రిజిస్ట్రేషన్లలో ఇష్టానుసారంగా డబ్బులు దండుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్‌దారులు ఇతని అక్రమ అవినీతికి భయపడి గ్రామాల్లో చాలామంది రిజిస్ట్రేషన్లు చేయించుకోలేక భయపడుతున్నారని తెలిపారు. ఓ పక్క ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచడంతో ఇంకోపక్క సబ్ రిజిస్టర్ అవినీతికి పాల్పడుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ అవినీతి సబ్ రిజిస్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు చొరవ చూపి ఇతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని, లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బండ కింది అరుణ్ కుమార్, గొర్రె శ్రీనివాస్, రాళ్ల బండి భాస్కర్, మల్యాని ఎల్లయ్య, ఇప్పకాయల శోభ ,నాగపురి కనకయ్య, గందాల బాలు, ఆముదాల రంజిత్ రెడ్డి, గర్నపల్లి చంద్రం, తాడూరు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పేదలకు వరం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

పేద బడుగు బలహీన వర్గాల కోసం పైసా ఖర్చు లేకుండా కంటి అద్దాలను ఉచితంగా ఇస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మూడో వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్యలు అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీని సీఎం కేసీఆర్ అభివృద్ధిలో ముందు ఉంచారన్నారు. పేద, బడుగు, బలహీన, వర్గాల ప్రజల కోసం ఉచితంగా పరీక్షలు చేసి, కంటి అద్దాలను అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వందల సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర సీఎం కేసీఆర్ దేశ రాజకీయాల్లో కి వెళ్లాలన్నారు. రెండో విడత కంటి వెలుగు ప్రజ్ఞాపూర్ మూడో వార్డులో నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి సద్వినియోగం చేసుకుంటున్నారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ అంటేనే అభివృద్ధికి మరో పేరుగా ముద్ర పడిపోయిందన్నారు. వేలకోట్ల రూపాయలు వెచ్చించి మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందంజలో ఉంచడం సీఎం కేసీఆర్ ఘనత అన్నారు. రాబోయే రోజుల్లో గజ్వేల్ నియోజకవర్గాన్ని జిల్లాగా మార్చి మరింత అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలు కోరుతున్నారని గుర్తుకు చేశారు. బంగారు తెలంగాణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని వారు ఆశ భావం వ్యక్తం చేశారు.

ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



నవతెలంగాణ-చిన్నకోడూరు

కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శవంతంగా ఉందని ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ అన్నారు. కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నకోడూరు మండలం కస్తూరిపల్లి గ్రామంలో కంటి వెలుగు పథకాన్ని సర్పంచు పద్మ గోవింద గిరి స్వామి ఆధ్వర్యంలో ఎంపీపీ మాణిక్య రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ శుక్రవారం ప్రారంభించారు. అంధరహిత మండలం, జిల్లాగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడ కూడా కంటి వెలుగు పథకం లేదని, కంటి వెలుగు పథకం తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నట్లు తెలిపారు. ప్రజారోగ్యం పైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కంటి వెలుగు పథకం పేద ప్రజలకు వరమని, రూపాయి ఖర్చు లేకుండా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో కంటి వెలుగు పథకం కొద్ది రోజుల్లోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, రైతు సమన్వయ జిల్లా సభ్యులు వెంకటేశం, ఎంపీపీ ఉపాధ్యక్షులు పాపయ్య, గంగాపురం సొసైటీ చైర్మన్ కనకరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ వనిత రవీందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంటయ్య, ఎంపీటీసీలు పద్మ మల్లేశం గౌడ్, బాలయ్య, వైద్య అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి



నవతెలంగాణ-చిన్నకోడూరు

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ తెలిపారు. ప్రభుత్వ పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామంలో మత్స్యకారులకు శుక్రవారం వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మత్స్యకారులకు వందశాతం సబ్సిడీపై చేప పిల్లల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన మత్స్యకారులందరికీ వృత్తి నైపుణ్యం శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. 5 గ్రామాల మత్స్యకారులు వృత్తి నైపుణ్య శిక్షణలో పాల్గొన్నట్లు తెలిపారు. దశలవారీగా మండలం, జిల్లా వ్యాప్తంగా వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ జిల్లా సభ్యులు వెంకటేశం, ఎంపీపీ ఉపాధ్యక్షులు పాపయ్య, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, గంగాపురం సొసైటీ చైర్మన్ కనకరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ వనిత రవీందర్ రెడ్డి, సర్పంచులు గాజుల బాబు, రాజు, అనిత బాలయ్య, లింగారెడ్డి, ఎంపిటిసి జమున ఎల్లయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాదరణలో బీఆర్ఎస్ నాయకులు

నవ తెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు రవి చిన్నారుల నూతన వస్త్రాదరణ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలో ఎస్ కన్వెన్షన్ హాల్లో మొగుడంపల్లి బి ఆర్ఎస్ యువ నాయకులు రవి కొడుకు కుతురి నూతన వస్త్రధారణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల లావణ్య చందు, మాజీ కౌన్సిలర్ నమ రవికిరణ్ వెంకటేశం శ్రీకాంత్ రెడ్డి, రంగా అరుణ్, శ్రీకాంత్ రెడ్డి, సతీష్ సెట్, బల్ రెడ్డి, అరుణ్ ,మాజీ సర్పంచ్ వెంకటేశం పాటిల్ గోవర్ధన్ రెడ్డి, నవీద్ ముబీన్ పాల్గొన్నారు



రీడింగ్ కళ్లద్దాలను అందించాలి





రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య,
కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ-సిద్దిపేట

అవసరమైనవారికి తక్షణం రీడింగ్ గ్లాస్‌లు పంపిణీ చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు. పట్టణంలోని 43వ వార్డు బాలికల హైస్కూలులో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమం ఎలా ఉందని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు మంత్రికి వివరించారు. కంటి వెలుగు శిబిరం వివరాలు, ఇప్పటి వరకు ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు, కండ్లద్దాలు పంపిణీ చేశారనే విషయాలను సిబ్బందిని అడిగి మంత్రి తెలుసుకున్నారు. ప్రిస్క్రిప్షన్ అద్దాలు అవసర మయ్యే వారి వివరాలను యాప్‌లో నమోదు చేసినట్లైయితే 15 రోజుల్లోగా లబ్ధిదారులకు అందుతాయని సూచించారు. కంటి పరీక్షల కోసం వచ్చే వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని స్థానిక నిర్వాహక మున్సిపల్, వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశీనాథ్, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, వైద్య బృందం పాల్గొన్నారు.

ఐకమత్యంగా పోరాడితే ఏదైనా సాధ్యం



నవతెలంగాణ-జహీరాబాద్

ఐక్యమత్యంగా పోరాడితే ఏదైనా సాధించొచ్చని ట్రైడెంట్ షుగర్ పరిశ్రమ కార్మికులు మరోసారి నిరూపించారని ఆ యూనియన్ నాయకులు రాములు యాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ మండలం కొత్తూరు (బి) గ్రామ సమీపంలోని ట్రైడెంట్ చక్కర పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు పరిశ్రమ యాజమాన్యం పీఎఫ్, ఎల్ఐసీ డబ్బులు చెల్లించకపోవడంతో మూడు రోజులుగా పరిశ్రమ గేటు ముందు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. రూ.రెండు కోట్లను వాయిదా పద్ధతిలో చెల్లిస్తామని చెప్పి ఇవ్వడం లేదన్నారు. కార్మికులు జనవరి 31వ తేదీ నుంచి ఫిబ్రవరి రెండో తేదీ రాత్రి వరకు పరిశ్రమ గేటు ముందు నిరంతరంగా ఆందోళనకు చేశారని అన్నారు. దీంతో పరిశ్రమ యాజమాన్యం దిగివచ్చి కార్మికులకు రూ.1.3 కోట్లను వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. మిగతా డబ్బులు 15 రోజుల్లో విడతలవారీగా చెల్లిస్తామని హామీ పత్రం రాసి ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారని తెలిపారు. కార్మికుల పక్షాన ఉంటూ.. పరిశ్రమ యాజమాన్యం దిగివచ్చి డబ్బులు చెల్లించే విధంగా కృషి చేసిన కార్మిక సంఘం అధ్యక్షుడు ఎం జి రాములును కార్మికులు శాలువా, పూలమాలలతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో కార్మికులు రాజారత్నం, రాజేష్ పటేల్, తుక్కరామ్, శ్రీనివాస్, రాజు, పెంటన్న, జైరాజ్, యూసుఫ్, జీ తుక్కరామ్, నాయకులు తంజీమ్ తదితరులు పాల్గొన్నారు.

మంచి కుంట మరమ్మతుకు నిధులు మంజూరు



నవతెలంగాణ-వర్గల్

జబ్బాపూర్ శివారులోని మంచి కుంట మరమ్మతుకు నిధులు మంజూరైనట్లు జెడ్పీటీసీ బాలు యాదవ్, ఎంపీపీ అధ్యక్షులు లతా రమేష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మరమ్మతు పనులకు సర్పంచ్ నర్సమ్మ, ఇరిగేషన్ ఏఈ గురుప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి రంగ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యతనిస్తూ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారన్నారు. మంచి కుంట మరమ్మతుకు రూ.13.40 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కుంటకట్ట, తూము, మత్తడి మరమ్మతులతో పాటు పూడికతీత పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సంతోష వెంకట్ , ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఫరూక్, మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకటరెడ్డి, నేతలు యాదగిరి, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కూడవెల్లి వాగులోకి నీటి విడుదల



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామం వద్ద మల్లన్నసాగర్ కెనాల్ నుంచి కూడవెల్లివాగులోకి గోదావరి జలాలను శుక్రవారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరుప్రతాప్‌రెడ్డి వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల విన్నపం మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశంతో నీటిని విడుదల చేశామన్నారు. నీతిమాలిన రాజకీయ కుట్రలతో ప్రాజెక్టులపై కేసులు వేసి ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేసిన ప్రతిపక్షాలకు ఈ నీళ్ల వదలడం చెంపపెట్టు లాంటిదన్నారు. అనంతరం శ్రీగిరిపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, డి సి సి బి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ దాసరి అమరావతి, మండల పార్టీ అధ్యక్షులు బెండే మధు,సర్పంచులు విజయ,చంద్రమోహన్ రెడ్డి,నాయకులు గాడిపల్లి భాస్కర్, రవీందర్ రావు,రమేష్, కనకయ్య, కన్నా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భాషాపండిట్, పీఈటీల వినూత్న నిరసన



నవ తెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్‌లో భాష పండిట్లకు పీఈటీలకు అవకాశం కల్పించక పోవడానికి నిరసనగా భాషాపండిట్, పీఈటీల ఐక్యవేదిక పిలుపుమేరకు మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులకు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ , భాష పండిట్ ఉపాధ్యాయులు పద్దతి రాధాకృష్ణ, కనక లింగం , పి ఈ టి భాస్కర్ లు పుష్పగుచ్చాలు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9, 10 తరగతులు బోధించక తమ జాబ్ చార్ట్ ప్రకారం 6,7,8 తరగతుల విద్యార్థులకు మాత్రమే పాఠాలు బోధిస్తున్నట్లు వారు తెలిపారు భాష పండితులకు సహకరిస్తున్న ప్రధానోపాధ్యాయులకు మండలంలోని తెలుగు హిందీ ఉర్దూ భాషాపండితుల తరపున ప్రధానోపాధ్యాయులకు పుష్పగుచ్చాలు ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు.

డీబీఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం

నవతెలంగాణ- గజ్వేల్



పేదలకు ఆహార భద్రత, ఆదాయం కల్పిస్తున్న ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు తగ్గించి పథకాన్ని ఎత్తి వేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా శుక్రవారం గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం ముందు డీబీఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దేశంలో కూలీలకు పనులు కల్పించేందుకు రూ.3 లక్షల కోట్లు అవసరం వుండగా 35 వేల కోట్లను మాత్రమే కేటాయించిందన్నారు. పేద ప్రజల వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించి, పని హక్కుల పరిరక్షణకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరావుపల్లి సర్పంచ్ దాసరి మహేందర్, సీనియర్ ఎమ్మెస్పీ నాయకులు మైస రాములు, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, నాయకులు మహేందర్, బాబు, కనకయ్య,రవి పాల్గొన్నారు.

సంప్రదాయ చలన చిత్ర దర్శక దిగ్గజం విశ్వనాథ్

నవతెలంగాణ-సిద్దిపేట



సాంప్రదాయ చలన చిత్ర దర్శక దిగ్గజం విశ్వనాథ్ అని ప్రముఖ చిత్రకారులు రుస్తుం అన్నారు. కళాతపస్వి కాశినాథుని విశ్వనాథ్ చిత్రాన్ని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వనాథ్ మరణం సాంప్రదాయ సినిమా ప్రపంచానికి తీరని లోటన్నారు. తేనెమనసులు, శారద, స్వాతిముత్యం, శంకరాభరణం, స్వయంకృషి, సాగరసంగమం, శుభప్రదంలాంటి యాభైకి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించి ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న నిరుపేదల ధర్నా



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

డబుల్ బెడ్‌రూంల పంపిణీలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరిగిందంటూ నిరుపేదలు చేపట్టిన ధర్నా గత 269 రోజులుగా కొనసాగుతూనే ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాకంగా నిరుపేదలకు గడుల్ ఇండ్ల పథకంతో మనోహరాబాద్ మండల కేంద్రంలో 72 ఇండ్లను మంజూరు చేసి నిర్మాణం చేపట్టింది. నిర్మాణం పూర్తై సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు పంపిణీకి నోచుకోవడంలేదు. మనోహరాబాద్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూంపంపిణీలో నిజమైన అర్హులకు కాకుండా ధనికులకు కేటాయించారనే ఆరోపణతో పేద ప్రజలు ధర్నా చేపడుతున్నారు. నిర్మించిన 72 ఇండ్లలో నిరుపేదలకు 32 ఇండ్లు కేటాయించగా రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన ధనికులకు 40 ఇండ్లను అధికారులు కేటాయించారు. దాంతో అర్హులైన తమకు కాకుండా ధనికులకు కేటాయించారంటూ అప్పటి నుంచి ధర్నాను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు డబుల్ ఇండ్ల వ్యవహారంపై దృష్టి సారించి అర్యుహలైన ప్రతి ఒక్కరికి అందజేయాలని కోరుతున్నారు.

స్కేటింగ్ అందరికీ అందుబాటులో ఉండాలి

స్కేటింగ్ యాత్రికుడు మధు



నవతెలంగాణ-నర్సాపూర్ : స్కేటింగ్ అనే క్రీడ అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కేరళ రాష్ట్రానికి చెందిన మధు అనే యువకుడు స్కేటింగ్ క్రీడా యాత్రను నిర్వహిస్తున్నారు. స్కేటింగ్ యాత్రను కేరళ రాష్ట్రానికి చెందిన మధు కేరళ రాష్ట్రం నుంచి కన్యాకుమారి వరకు 2500 కిలోమీటర్ల స్కేటింగ్ యాత్రను ప్రారంభించాడు. జనవరి 17 న కేరళ నుంచి స్కేటింగ్ యాత్రను ప్రారంభించగా శుక్రవారం హైదరాబాద్, గుమ్మడిదల మీదుగా నర్సాపూర్ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్కేటింగ్ యాత్రికుడు మధు మాట్లాడుతూ ఈ స్కేటింగ్ క్రీడా ఉన్నత వర్గాలకే పరిమితమైనందున మధ్యతరగతి చిన్న తరగతులకు అందుబాటులో ఉండాలన్నదే తన ఆశయమని పేర్కొన్నారు . అయితే స్కేటింగ్ యాత్రికుడు మధు నర్సాపూర్‌కు చేరుకున్న సందర్భంగా నర్సాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పంబల బిక్షపతి, ఇతర నాయకులు స్కేటింగ్ యాత్రికుడు మధును పూలమాలలతో సన్మానించి ఆల్ ది బెస్ట్ అని సాగనంపారు.

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్‌గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రతి ఒక్కరూ వ్యకిగత పరిసరాల పరిశుభ్రతను పాటించి మున్సిపల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్‌గౌడ్ సూచించారు. మున్సిపల్ కేంద్రంలో ప్రతి మంగళవారం, శుక్రవారం వార్డులలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఒకటో వార్డులో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. వీధులలో తిరుగుతూ పరిసరాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు. వార్డులో తిరగుతూ త్రాగునీటి సమస్యపై, వీధిలైట్లు, డ్రైనేజి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

9న ఛలో హైదరాబాద్



నవతెలంగాణ-మెదక్ టౌన్

ఇండ్లు, ఇళ్ల స్థలాల సాధన కొరకై 9న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కరపత్రాన్ని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేవల్ కిషన్ భవనంలో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శి డి.నరేందర్, కే మల్లేశం, కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి సిహెచ్ లచ్చ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఇళ్ల ఇళ్లస్థలాలు ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరచుకుని నేటికీ రాష్ట్రంలో జిల్లాలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటి వరకు జిల్లాలో ఇండ్ల పంపిణీ కేవలం 10 శాతం మాత్రమే జరిగిందన్నారు. ఇప్పటికి ఇంకా కొన్ని నిర్మాణం పూర్తికాని ఇండ్లు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలన్నారు. ఇల్లు, ఇళ్ల స్థలాల సాధన కోసమే 9న పేదలందరూ హైదరాబాద్ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవయ్య, నాయకులు సాయిలు, సిద్ధమ్మ, రామవ్వ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వరిపంటపై మోగి పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి



నవతెలంగాణ-మెదక్ రూరల్

మెదక్ జిల్లాలో వరిపంటపై ప్రస్తుతం మోగి పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, నివారణకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి సూచించారు. శుక్రవారం మెదక్ మండలంలోని ర్యాలమడుగులో వరి పంట పొలాలను సందర్శించారు. అనంతరం గ్రామంలోని రైతులతో రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆశాకుమారి మాట్లాడుతూ చీడపీడలు ఆశించిన దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రస్తుతం మొగి పురుగు ఎక్కువగా వరిపంటపై ఆశిస్తోందని నివారణకు రైతులు అవసరమైన సస్యరణక్షణ చర్యలను చేపట్టాలన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు తగు సలహాలు, సూచనలు అందచేస్తూ మోగి పురుగు ఉధృతిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజని, ఏవో లక్ష్మీప్రవీణ్, ఏఈవో రాజశేఖర్, గ్రామస్తులు భిక్షపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ ట్రస్ట్ సభ్యులు



నవతెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేటలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భాగలాముఖి శక్తిపీఠ దేవాలయ నిర్మాణం 12 నెలలోనే పూర్తయ్యేందుకు సహకరించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డిని ఆలయ ట్రస్ట్ సభ్యులు సన్మానించారు. శుక్రవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి భాగలాముఖి శక్తిపీఠ దేవాలయ ట్రస్ట్ సభ్యులు ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్వర శర్మ, సభ్యులు హైకోర్టు న్యాయవాది శివకుమార్, శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్ , పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే మదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు.

చిరుతపులి దాడిలో లేగ దూడ మృతి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

చిరుత పులి దాడిలో లేగ దూడ మృతి చెందిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మండలంలోని వాడి గ్రామపంచాయతీ పరిధిలోని మెట్టు తాండ వద్ద లచ్చి రామ్ నాయక్ కు చెందిన కొట్టంలో ఉంచిన దూడపై చిరుతపులి దాడి చేసింది. చిరుత దాడిలో దూడ అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు దూడ మరణించిన కొట్టం వద్దకు చేరుకొని పరిశీలించారు. సర్పంచ్ యామిరెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రవణ్, బీట్ ఆఫీసర్ హరి నాయక్‌లు తండావాసులను కలిసి చిరుత పులితో జాగ్రత్తగా ఉండాలని, దాని అలికిడి కనిపించిన వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. చిరుత పులి దాడిలో నష్టపోయిన బాధితునికి ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని సర్పంచ్ యామి రెడ్డి అధికారులను కోరారు.

ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు ఆహ్వానం



నవతెలంగాణ-నర్సాపూర్ : మండల కేంద్రమైన శివంపేటలో ఈ నెల 8, 9 ,10వ తేదీలలో శ్రీ బాగలాముఖి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రావాలని కోరుతూ శుక్రవారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్, శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్‌లు, హైదరాబాదులోని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును ఆహ్వానించారు.

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, ఉపాధ్యక్షులు కడారి నాగరాజు





నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లాలో ప్రభుత్వ భూములు కొంతమంది పెత్తందారులు కబ్జా చేస్తున్నారని, అట్టి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని మెదక్ మండల పేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు అన్నారు. స్థలం ఉన్న ప్రజలకు ప్రభుత్వం ఇస్తామన్న రూ.3 లక్షలు ఇంటి నిర్మాణ ఖర్చుకు వెంటనే ఇవ్వాలని, తహసీల్దార్ కార్యాలయంలో అర్హుల జాబితాతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు స్థలాలు లేని పేదలకు ఇవ్వాల్సింది పోయి సంబంధిత అధికారులు కబ్జా చేస్తున్న వారికి వత్తాసు పలకడం సరైంది కాదన్నారు. అలాంటి భూములను ప్రభుత్వం స్వాధీనపరుచుకుని ఇంటి స్థలాలకై ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుటుంబాలు పెరుగుతున్నా, ఉన్న స్థలాలు పెరగవని, పెరిగిన ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. సంబంధిత తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మండలంలో సర్వేలు నిర్వహించి అర్హులకు మాత్రమే ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములను ప్రభుత్వం అభివృద్ధి పేరుతో తీసుకుని ఎకరాకు 600 గజాలు అంటే 40 గుంటలు తీసుకొని 5 గుంటలు ఇవ్వడం సరైనది కాదని, భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా, ప్రభుత్వ భూముల్ని లాక్కునే పరిస్థితి ప్రభుత్వాలు మానుకోవాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆగమయ్య మొహినుద్దీన్, లచ్చ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-నర్సాపూర్ : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చినహామీ నిలబెట్టుకోవాలని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు . శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రతి నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని చెప్పి. నేటికి నర్సాపూర్ నియోజకవర్గంలో ఏ ఒకరికి ఇవ్వలేదన్నారు. గతంలో అనేక మందికి ఇండ్లస్థలాల సర్టిఫికెట్ ఇచ్చినప్పటికీ నేటికి స్థలం చూపించలేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అందరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలన్నారు. నర్సాపూర్‌లో నిర్మాణం పూర్తయిన వాటిని వెంటనే అర్హులను అందజేయాలన్నారు. లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశం , అశోక్ , ప్రభాకర్, పుష్ప, కృష్ణ, నవీన్, రామచందర్, శంకర్, జయమ్మ, లక్ష్మీ , అనిత, సంగీత పాల్గొన్నారు .

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల జాతర ఉత్సవాలకు సమయం తక్కువగా ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తమకు అప్పగించిన పనులను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, ఆర్డీఓ సాయి రామ్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి , సంబంధిత అధికారులతో కలిసి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ నీరు కలుషితం కాకుండా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 10 న ట్రయల్‌గా నీటిని వదలాలని, తిరిగి జాతరకు 15వ తేదీన 0.450 టీఎంసిల నీటిని వదలాలని నీటిపారుదల అధికారులకు సూచించారు. పోతంశెట్టిపల్లి వద్ద ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, స్టడ్స్ , రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలన్నారు. చౌరస్తా వద్ద ప్రభుత్వ అసైన్డ్ ల్యాండ్‌ను గుర్తించి శాశ్వత ప్రాతిపదికన దేవాదాయ శాఖ ద్వారా బస్టాండు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బఫర్ జోన్ ప్రాంతంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దన్నారు. జాతరకు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా నాలుగు, ద్విచక్ర వాహనాల పార్కింగ్ కోసం అసైన్డ్ భూములు ఉపయోగించుకొని పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బస్టాండు నుంచి ఆలయం వరకు ఉచితంగా మినీ బస్సులు, ఆటో సౌకర్యం కల్పించాలన్నారు. పోతన్‌శెట్టి పల్లి వైపు బస్టాండ్ వద్ద భక్తులు వేచి ఉండేందుకు షామియానాలు, త్రాగు, మరుగు దొడ్లు, బారికేడ్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చెలిమెల కుంట వద్ద రోడ్డుకు ఇరుప్రక్క వాహనాల పార్కింగ్ వద్ద రోడ్డు ఇరుప్రక్కల బారికేడ్లను ఏర్పాటు చేయాలని ప్రైవేట్ వాహనాలు జాతరలోనికి అనుమతించ వద్దని, వీఐపి వాహనాలకు ప్రత్యేక వాహనాల అనుమతుల పాస్‌లను కేటాయించాలని సూచించారు. జాతర పరిసర ప్రాంతాలతో పాటు నది పరివాహక ప్రాంతాల ఇరుప్రక్కల ఎల్ ఈ డి విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాలనివారణకు చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక సిబ్బంది ఫోన్ నంబర్ కు సమాచారం అందివ్వాలని సూచించారు. బస్టాండ్,పార్కింగ్, నిర్మాణంలో ఉన్న దుకాణాల సముదాయాలను, ఘనపూర్ ఆనకట్టను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలిచ్చారు. జాతరలో ఏర్పాటు చేసిన వసతులపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

దుర్గామాతను ప్రత్యేక పూజలు

అనంతరం వన దుర్గా భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వీరికి ఆలయ పాలక మండలి చైర్మన్ బాలా గౌడ్, ఇఓ శ్రీనివాస్ లు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ ఈ శ్రీనివాస్, డిపీఓ, సాయిబాబ, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ పాండు రంగారెడ్డి, మిషన్ భగీరథ అధికారి కమలాకర్ , మత్స్య శాఖా సహాయ సంచాలకులు రజిని, తహసీల్దార్లు మహేందర్, చంద్రశేఖర్, డిఎస్పీ సైదులు అధికారులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద వధువుకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు పుస్తె మట్టెలను అందజేశారు. మండల కేంద్రానికి చెందిన బేడబుడగ జంగం బస్తీకి చెందిన నిరుపేద చిత్తారి నర్సమ్మ, బుచ్చయ్య కూతురు వివాహానికి రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కన్వీనర్ సర్పంచ్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి సహకారంతో మాజీ ఉపసర్పంచ్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ చిట్కుల్ వెంకట్‌రెడ్డి శుక్రవారం పుస్తె మట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిల్‌పటేల్‌తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు రూ.60 లక్షలు మంజూరు



నవతెలంగాణ-నిజాంపేట : నిజాంపేట మండల కేంద్రానికి సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.60 లక్షలు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మంజూరు చేశారని సర్పంచ్ అనూష లక్ష్మీ నరసింహ్లు తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దాదాపు 20 రోజుల క్రితం రూ.70 లక్షలు మంజూరు చేయగా, ప్రస్తుతం ఇంకొక రూ.60 లక్షలను సీసీ రోడ్లకు మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు. అయితే స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా డీఈవోగా వీరస్వామి, మండల విద్యాధికారిగా మణి ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శ్రావిక, ఉపాధ్యాయులుగా వైష్ణవి, సాజియా, ఎస్తర్,, సామ్య ప్రసన్న, అన్నపూర్ణ, సానియా, దుర్గ, సంధ్య, అభినయ్, జూహ, ప్రదీప్, భవాని,, కే కార్తీక్‌లు వ్యవహరించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విట్టల్, ఉపాధ్యాయులు వీరేష్, సుచరిత, సౌమ్య తదితరులు అభినందించి బహుమతులు అందజేశారు.

అభివృద్ధికి నోచుకోని మున్సిపాలిటీలు

- అభివృద్ధి జరగడం లేదని ప్రశ్నిస్తున్నందుకే తనపై అవిశ్వాసం పెట్టే యత్నం
- సొంత మండలాన్ని అభివృద్ధి చేసుకుంటున్న ఎమ్మెల్యే
- మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్



నవతెలంగాణ-నర్సాపూర్

టీఆర్ఎస్ ప్రభుత్వంపై అవిశ్వాసం పెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ అన్నారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలు అభివృద్ధికి నోచుకోవడం లేదని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలు మూడు సంవత్సరాలు అవుతున్నా ఇప్పటివరకు సొంత భవనాలు లేవని, సరిపడే సిబ్బందిని ప్రభుత్వం నియమించలేదని విమర్శించారు. పన్నుల వసూలు కోసమే మున్సిపాలిటీలను ఏర్పాటు చేసినట్లు కనిపిస్తుంది తప్ప అభివృద్ధి కోసం కాదన్నట్లుగా ఉందని అన్నారు. సర్పంచులు చేసిన పనులకు బిల్లును చెల్లించకపోవడంతో రాష్ట్రంలో సుమారు 1000 మంది సర్పంచులు మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన తెలిపారు గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇస్తున్న నిధులే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వడం లేదన్నారు. స్థానిక సంస్థలను నిర్వీర్య పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. మున్సిపల్ మంత్రిగా వ్యవహరిస్తున్న కేటీఆర్ మున్సిపాలిటీల అభివృద్ధికి ఇప్పటివరకు ఏమి చేశారో చెప్పాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం లేదని ప్రశ్నిస్తున్న తనపై అవిశ్వాసం పెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. అవిశ్వాసాన్ని ఎదుర్కొనేందుకు తాను సిద్ధమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పై అవిశ్వాసం పెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి తన సొంత మండలమైన కౌడిపల్లిని మాత్రమే అభివృద్ధి చేసుకుంటున్నారు తప్ప మిగతా మండలాలను పట్టించుకోవడం లేదన్నారు. నర్సాపూర్ నియోజకవర్గాన్ని సంవత్సరాల తరబడి పరిపాలిస్తున్న అగ్రవర్ణాలకు నియోజకవర్గంలోని బహుజనులు బుద్ధి చేప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, రాజేందర్, ఎరుకల యాదగిరి, బీజేపీ నాయకులు పాపగారి రమేష్ గౌడ్, రమేష్ యాదవ్, చిన్న రమేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, సురేష్ గౌడ్, చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్ టౌన్

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను దేవేందర్ రెడ్డి పంపిణీ చేశారు. మెదక్ నియోజకవర్గంలో రామాయంపేట, శంకరంపేట్(ఆర్) మండలంకు చెందిన 33మంది లబ్దిదారులకు మంజూరైన రూ.16,33,500/- విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ జయరాజ్, రామాయంపేట మండలం రైతుబంధు అధ్యక్షులు బానప్ప గారి నర్సారెడ్డి, నాయకులు రాగి అశోక్, కొర్వి రాములు, మైస గౌడ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఖచ్చితమైన రేయిన్‌డ్రాప్ పరిమాణం అంచనాకు పరిశోధన

- నీతి అయోగ్ సభ్యులు సరస్వత్ చేత ప్రారంభం





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఖచ్చితమైన్ వరపాతం అంచనా కోసం రెయిన్‌డ్రాప్ పరిణామం పంపిణీ అంచనా వేయడానికి అద్భుతమైన పరిశోధనా సౌకర్యాన్ని ఐఐటీహైదరాబాద్‌లో నీతి అయోగ్ సభ్యులు డాక్టర్ వీకే సరస్వత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొపెసర్ బీఎస్ మూర్తి మాట్లాడుతూ వాతావరణ మార్పుతో పాటు సామాజిక, ఆర్థిక ప్రభావాలను అర్థం చేసుకోవడంలో దాని ఔచిత్యం కారణంగా పర్యావరణ పరిశోధనలో ఖచ్చితమైన వర్షాపాతం అంచనా అనేది ఒక గొప్ప సవాళ్లలో ఒకటన్నారు. వర్షాపాతం అనేక కారకాలు, వాతావరణ పరిస్థితుల ద్వారా ప్రభావితమవుతుందన్నారు. భారతదేశం వర్షాపాతంలో అధిక అనూహ్యతను అనుభవిస్తుందని పేర్కొన్నారు. ఇది ప్రపంచంలో ఇతర ప్రాంతాలతో పోల్చితే ఒక ప్రత్యేకమైన, సంక్లిష్టమైన ప్రక్రియ అన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ వాతావరణ పరిస్థితులను మేఘాల నుంచి భూమికి అనుకరించడం కోసం వర్షాపాతాన్ని బాగా అంచనా వేయడానికి ప్రపంచ స్థాయి సౌకర్యాన్ని ఏర్పాటు చేయబడిందన్నార. భారత వర్షాపాతంపై ఖచ్చితమైన అవగహన ప్రపంచ వాతావరణ మార్పులను అర్థం చేసుకోవడంలో సమాయపడుతుందన్నారు.ఐఐటీహెచ్‌లో కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్యాకల్టీగా పనిచేస్తున్న సాహు రెయిన్‌డ్రాప్ డైనమిక్స్‌లో పని చేస్తున్న దేశంలోని స్టార్‌లలో ఒకరన్నారు. అనేక పరిశోధనల తర్వాత ప్రొపెసర్ సాహు అతని బృందం వివిధ ఎత్తుల వద్ద రెయిన్‌డ్రాప్ డైనమికలను అంచనా వేయగల మొదటి రకం ప్రయోగాత్మక సౌకర్యాన్ని ఏర్పాటు చేయగలిగామన్నారు. ఈ ప్రత్యేక సదుపాయం వాతావరణ సూచనపై వర్షాపాతంపై చాలా సమాచారాన్ని అందిస్తుందన్నారు. వర్షాపాతాన్ని మెరుగైన రీతిలో అంచనా వేయడంలో మన దేశానికే కాకుండా ప్రపంచానికి కూడా ఉపయోగపడనుందన్నారు. ఐఐటీహెచ్‌లో పరిశోధనకు నాయకత్వం వహిస్తున్న ప్రొపెసర్ కీర్తి సాహు మాట్లాడుతూ వర్షాపాతం మోడలింగ్‌లో ప్రధాన పరిమితుల్లో ఒకటి వాస్తవ వాతావరణ పరిస్థితులలో కొలెసెన్స్ బ్రేకప్, ఫేజ్ మార్పు వంటి మైక్రోఫిజికల్ ప్రక్రియల గురించి ప్రాథమిక జ్ఞానంలేకపోవడం, ఐఐటీహెచ్‌లో అభివృద్ధి చేయబడిన నవల ప్రయోగాత్మక సౌకర్యాన్ని ఉపయోగించి ఉష్ణోగ్రత 10 సెంటీగ్రేడ్ నుంచి 40 సెంటీగ్రేడ్‌ల వరకు మారవచ్చన్నారు. సాపేక్ష ఆర్ధతను సున్నా నుంచి సంతృప్తి స్థాయి వరకు నిర్వహించవచ్చన్నారు. మేఘం నుంచి భూమి వరకు డైనమిక్ వాతావరణ పరిస్థితులను అనుకరించవచ్చు అన్నారు. వివిధ ఎత్తులలో వర్షపు చినుకుల ఆకారం, పరిమాణ పంపిణీలను అంచనా వేయవచ్చన్నారు. వర్షాపాతం అంచనాను మెరుగుపర్చడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రెయిన్‌డ్రాప్ సైజు పంపిణీని అంచనా వేయడానికి అత్యాధునిక మెషన్ లెర్నింగ్ ఆధారిత డిజిటల్ ఇన్‌లైన్ హెూలోగ్రఫీ టెక్నాలజీని ఉపయోగిస్తామన్నారు. వాడుకలో ఉన్న ఇతర కొలత పద్దతుల కంటే ఈ పద్ధతి చాలా మెరుగైన ఎంపికన్నారు. డాక్టర్ దొర చంద్రాల మాట్లాడుతూ హైదరాబాద్ ఐఐటీలో రూపొందించిన మెషిన్ లెర్నింగ్ ఆధారిత డిజిటల్ హెూలోగ్రఫీ టెక్నిక్ ఇటీవల అధిక ప్రాదేశిక రిల్యూషన్‌తో వర్షపు చినుకుల గురించి త్రిమితీయ సమాచారాన్ని సంగ్రహించడానికి శక్తివంతమైన సాధనంగా ఉద్భవించిందన్నారు.

అనుమానాస్పదంగా యువకుని మృతి



నవతెలంగాణ-వెల్దుర్తి

అనుమానస్పదంగా యువకుడు మృతి చెందిన సంఘటన మాసాయిపేట మండల కేంద్రంలో శుక్రవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. చేగుంట ఎస్సై కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. మాసాయిపేట గ్రామానికి చెందిన చిన్న రామ్ నవీన్(20) గత సంవత్సరం ప్రేమ వివాహం చేసుకొని భార్యతో సహజీవనం కొనసాగిస్తున్న క్రమంలో ఇటీవలనే చిన్న చిన్న తగాదాలు జరుగుతుండేవి. గురువారం భార్యతో ఫోన్లో మాట్లాడిన అనంతరం శుక్రవారం తెల్లవారుజామున అనుమానాస్పదంగా మృతి చెందినట్లు తెలిపారు . మృతుడి భార్య ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గిరిజనులు నష్టపోకుండా ఉండడానికి పోడు భూముల పరిశీలన



నవతెలంగాణ-మెదక్ రూరల్

అర్హులైన గిరిజనులు నష్టపోకుండా పోడు భూములకు సంబంధించి గ్రామ సభ ద్వారా ఆమోదించి సబ్ డివిజనల్ స్థాయి కమిటీకి పంపిన క్లెయిమ్స్‌ను మరోమారు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆర్.డి.ఓ.లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్‌లతో కలిసి ఆర్.ఓ. ఎఫ్. ఆర్.కు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పోడు భూముల పట్టా కు సంబంధించి జిల్లాలో మొత్తం 4,015 క్లెయిమ్స్ రాగా అందులో గిరిజనుల నుంచి 1,061 క్లెయిమ్స్ వచ్చాయని అన్నారు. వీటి పరిశీలన అనంతరం గ్రామ స్థాయి కమిటీ సబ్ డివిజనల్ స్థాయి కమిటీకి 510 ప్రతిపాదనలు పంపారని తెలిపారు. సబ్ డివిజనల్ కమిటీ జిల్లా స్థాయి కమిటీకి 171 ప్రతిపాదనలు పంపిందదన్నారు. అందులో 59 క్లెయిమ్స్‌పై జిల్లా స్థాయి కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు. మిగతా క్లెయిమ్స్‌ను మరోమారు పరిశీలించి నివేదిక అందజేయాలని కలెక్టర్ ఆర్డీఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జెడ్పీటీసీలు విజయ్ కుమార్, కవిత, జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కేశూరం, ఆర్డీఓ లు సాయి రామ్, శ్యామ్ ప్రకాష్, ఎఫ్.ఆర్.ఓలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

షీ టీం జిల్లా ప్రత్యేక అధికారి ఎస్సై మల్లయ్య



నవతెలంగాణ-టేక్మాల్ : మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని షీటీం జిల్లా ప్రత్యేక అధికారి మల్లయ్య అన్నారు. శుక్రవారం ధనురా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు మహిళలు, ప్రత్యేక తర్ఫీదు తీసుకొని ఆత్మరక్షణ కోసం ఆయుధాలను వెంట బెట్టుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆపద సమయంలో 100కు ఫోన్ చేసి సహాయాన్ని కోరాలన్నారు. ఇందుకోసం సమాచార సాధనాలను విరివిగా వినియోగంలోకి వాడాలన్నారు. మహిళల రక్షణ కోసం తమ తల్లిదండ్రులు పిల్లలకు ఇంటి వద్ద ఎలా గౌరవించాలో నేర్పించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు వచ్చాయని వాటిని వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నవీన్ కాంత్, ఇసాక్ లు ఉన్నారు.



కంటి వెలుగు వినూత్న కార్యక్రమం



నవతెలంగాణ-మర్కుక్

కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు అప్పాల ప్రవీణ్ కుమార్, మర్కుక్ మండల కో ఆప్షన్ లక్కాకుల సాహేర నరేశ్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని వర్దరాజ్ పూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య, ఎంపీడీవో ప్రవీణ్, డా.సంజనరెడ్డి, ఎంపీవో రాజలింగంతో కలసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా కంటి వెలుగు పథకం ఒకటని, సంపూర్ణ అందత్వ నిర్మూలన కోసం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేఖా, డీఈవో ఉదయశ్రీ, అప్తామాలిస్ట్ నవీన్ కుమార్, సూపర్ వేజర్స్ శ్రీమతి, జితేందర్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ ఎమ్ లు,ఆవర్కర్లు, తదితరులున్నారు.

అనుమతులు లేని ప్రైవేట్ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలో అనుమతులు లేకుండా ఎస్సై, కానిస్టేబుల్, గ్రూప్స్ వంటి పేర్లతో ఇష్టారీతిగా ఫీజులు నిర్ణయిస్తూ, విచ్చలవిడిగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని రెవల్యూషనరి యూత్ ఫ్రంట్ (ఆర్‌వైఎఫ్) జిల్లా నాయకులు దరిపల్లి రమేష్ విద్యాశాఖ అధికారులను కోరారు. జిల్లా సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలతో సంబంధం లేకుండా, జిల్లా విద్యాధికారుల అనుమతులు లేకుండా, విచ్చలవిడిగా పలు రకాల పేర్లు పెట్టుకొని జిల్లాలో ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు నడుస్తున్నాయన్నారు. ప్రస్తుతం చాలా మంది నిరుద్యోగులు కానిస్టేబుల్, ఎస్సై, గ్రూప్స్ వంటి నోటిఫికేషన్లను దృష్టిలో పెట్టుకొని చదువుకుంటున్నారని, ఈ సమయంలో ఇదే మంచి అవకాశంగా భావించిన కొంతమంది వ్యక్తులు తక్కువ ఫీజులు, ఉచితాల వంటి మోసపూరిత ప్రచారాలతో కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారన్నారు. అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వైఎఫ్ జిల్లా నాయకులు శివ, వర్మ, రాజు, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి ఏది?

- సీపీఐ గజ్వేల్ నియోజకవర్గం కో కన్వీనర్ శివలింగు కృష్ణ



నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్న సాగర్ నిర్మాణ సమయంలో ముంపు గ్రామాల బాధితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగాలలో ఉపాధి కల్పిస్తామని ఇచ్చిన హామీని ఇప్పటివరకు నెరవేర్చలేదని సీపీఐ నియోజకవర్గ కో కన్వీనర్ శివలింగ కృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముంపు గ్రామాల బాధితులకు ఐటీ పార్కులను నిర్మించి ఉపాధి అవకాశాలను కల్పిస్తామని చెప్పిన మాట ఇప్పటివరకు నెరవేర్చకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. బాధితుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో కనిపిస్తుందన్నారు. ప్రాజెక్టులో ముంపునకు గురైన అనేక గ్రామాల ప్రజలు ఉపాధి దొరకక పోవడంతో బతుకు భారంగా మారి అవస్థలకు గురవుతున్నారన్నారు. ముంపు గ్రామాల యువతకు ఉపాధి కల్పించి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే నిరుద్యోగ యువతను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి చిక్కుడు రాజు, నాయకులు నానం యాదగిరి, కోండి రాజాం గొడుగు స్వామి, భాస్కర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాలకవర్గం జోక్యంతో పేదలకు అన్యాయం

- మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజా ప్రతినిధులు డబుల్ బెడ్ రూమ్ జాబితాలో జోక్యం చేసుకొని పేదలకు న్యాయం జరగకుండా చేశారని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూములు కౌన్సిల్ సభ్యులు అనుకున్న వారికే వచ్చాయని విమర్శించారు. దళితులకు పూర్తిగా అన్యాయం జరిగిందని మండిపడ్డారు. తొమ్మిది సంవత్సరాల్లో ఒక దళితునికి డబుల్ బెడ్ రూమ్‌గాని, మూడెకరాల భూమిగాని ఇవ్వలేదన్నారు. మున్సిపల్ పాలకవర్గం రాజకీయాలతో డబుల్ బెడ్ రూమ్ జాబితా ముడిపడి ఉందని స్పష్టమవుతుందన్నారు. ఈ విషయంలో దళితులకు, నిరుపేదలకు అన్యాయం జరిగిందన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న డబుల్ బెడ్ రూమ్ పేదలకు అందలేకపోయిందన్నారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉండి కూడా గజ్వేల్‌లో నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని ఆయన మండిపడ్డారు.

ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్ కుమారుడి వివాహం

- హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ



నవతెలంగాణ-సిద్దిపేట

మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల-రాజనర్సు కుమారుడి వివాహ వేడుకలో హాజరై నూతన వధూవరులైన సాయి-మనీషలను రాష్ట్ర మంత్రులు హరీశ్ రావు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, ఫారుఖ్ హుస్సేన్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు ప్రజాప్రతినిధులు ఆశీర్వదించారు. శుక్రవారం స్థానిక పత్తి మార్కెట్ యార్డులో సాయి -మనీషా వివాహం ఘనంగా జరిగింది. జిల్లాలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

14న ఛలో హైదరాబాద్



నవతెలంగాణ-దుబ్బాక

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఎంఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 14న చేపట్టనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎంఎస్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ వల్లాలా చంద్రమౌళి కోరారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని చేర్వాపూర్ వార్డులో గల దేశం బీడీ కంపెనీలో బీడీ కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మొండి వైఖరిని నిరసించారు. కార్మికులకు ప్రసూతి సాయం రూ. 10 వేల నుంచి రూ.30 వేలకు పెంచాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, సంతోష్ పలువురు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరానికి రావాలి

- అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్



నవతెలంగాణ-మర్కుక్

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంటింటికి తిరుగుతూ చేబర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్ ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నారు. చేబర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. గ్రామంలోని సుమారు 12 వందల మంది 6 రోజుల్లో కంటి పరీక్షలు చేయించుకోవాలని, అపంతనం మరోక గ్రామానికి కంటి వెలుగు శిబిరాన్ని తరలిస్తారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్ అంగన్‌వాడీ టీచర్లు, అశావర్కలు, వార్డు సభ్యులతో గ్రామంలోని పలు వార్డులలో రాత్రి 9 గంటల వరకు ఇంటింటికి కలియ తిరుగుతూ కంటి వెలుగు కార్యక్రమ అవశ్యకతను తెలుపుతూ... కంటి పరీక్షలు చేయించుకునే విధంగా సంసిద్ధం చేస్తున్నారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



- కేజీబీవీ విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఎంఈఓ
- విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ యాదవ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అర్బన్ ఎంఈఓ యాదవ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి గ్రామ పరిధిలో ఉన్న కేజీబీవీని ఆయన సందర్శించారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల సందర్భంగా కేజీబీవీలో ఎలాంటి ప్రణాళికలు రూపొందించారని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అర్షియను ఆరా తీశారు. పరీక్షలకు సంసిద్ధమవుతున్న విద్యార్థులకు చదువులో మెలకువలు. ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలను వ్రాసేలా సంసిద్ధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు కొంత సమయం కేటాయించి పాఠాలు చెప్పారు. పాఠశాలలో ఏ రకమైన ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల ఆవరణంలో ఎక్కువగా ఈగలు వాలుతున్నాయని వాటిని నివారించే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎంఈఓ స్పందిస్తూ ఒకటి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలి







- రైతుసంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

అర్హులైన పేదలందరికీ, ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కొమురవెల్లి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు , డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మండల వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొమురవెల్లి మండలంలో నిర్మించిన ఇళ్లలో అనర్హులు ఉంటున్నారని, నిజమైన పేదలకు చెందడం లేదని, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పేదలు దరఖాస్తులు పెట్టుకున్నారన్నారు. కాని నేటికీ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి అర్హులకు ఇళ్లను మంజూరు చేయాలన్నారు. 1994 నుంచి 2000 సంవత్సరం వరకు గత ప్రభుత్వాల హయాంలో పేదల ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాలకు వెంటనే పట్టాలు ఇచ్చి పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తక్షణమే పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూములు ఇవ్వాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ లక్ష్మీనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బద్దీపడగా కృష్ణారెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సనాది భాస్కర్, వ్యవసాయ కార్మిక సంగం మండల కార్యదర్శి రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, ఐద్వా జిల్లా కార్యదర్శి అతిని శారదా, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బక్కెల్లి బాలకిషన్, తాడూరి నరేష్, సార్ల యాదయ్య, మల్లేశం, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు, అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్దిపేటలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు అనంతరం సీనియర్ అసిస్టెంట్ హరీశ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదలందరికీ, అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. నేటికీ లక్షల సంఖ్యలో పేదలు ఇల్లు లేక పూరిగుడిసెలో నివాసముంటున్నారని, డబుల్ బెడ్ రూమ్ హామీ అందరికీ వర్తించే విధంగా ప్రభుత్వం కసరత్తు చేయాలన్నారు. ఇల్లు లేని నిరుపేదల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. స్థలం లేని వారికి స్థలం కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్నేహ ఇంటి పరివాల సంఘం జిల్లా జిల్లా అధ్యక్షురాలు దండు లక్ష్మి, ఏ అనిత, ఏ రాజేశ్వరి, కే రాజవ్వ, దేవవ్వ, పిల్లి కనకవ్వ, మల్లవ్వ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

మండలంలోని వివిధ గ్రామాల్లో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం,ఇంటి స్థలాల ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకోవడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇచ్చుటకు ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు.పలు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దారు రామేశ్వర్ గారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డమిది అయిలయ్య ,బక్కి ఎల్లయ్య,బక్కిశ్రీనివాస్,వ్యవసాయ కార్మిక సంఘం మండల అ ధ్యక్ష,కార్యదర్శి కొమురవెల్లి కనకయ్య,తటోజు రవీంద్ర చారి,నాయకులు మల్లేశం, కిష్టయ్య,దబ్బెట సుధాకర్,అమ్ముల బాల్ లక్ష్మి, అంజనేయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

పెరుగుతున్న ధరలకనుగుణంగా బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆదాయాలు పెరగడం లేదని, ఇల్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి రూ.5 లక్షలు మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం ఎమ్ఆర్ఓ ఎండి.సలీంమియాకు వినతిపత్రం అందజేశారు. సొంత స్థలంలో ఇండ్ల నిర్మాణ కోసం రూ.5 లక్షలు వెంటనే మంజూరు చేసేలా ఈ బడ్జెట్ సమావేశాల్లో సీఎం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిఐటియు దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, లక్ష్మీనారాయణ, మల్లేశం, దేవయ్య, శ్రీనివాస్, నాగరాజు, బాలరాజు ఉన్నారు.



ప్రాజెక్టులు వద్దన్న పతిపక్షాలే నీళ్ల కోసం ఎదురు చూస్తున్నాయి

- కూడవెల్లి వాగులోకి నీరు విడుదల
- ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రాజెక్టలను అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలే నీళ్ళ కోసం ఎదురు చూస్తున్నాయని ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామం వద్ద మల్లన్న సాగర్ కెనాల్ నుంచి కూడవెల్లి వాగులోకి గోదావరి జలాలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల విన్నపం మేరకు సీఎం కేసీఆర్ ఆదేశంతో రైతుల పొలాలకు నీళ్లను వదలడం జరిగిందన్నారు. నీతిమాలిన రాజకీయ కుట్రలతో ప్రాజెక్టులపై కేసులు వేసి ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేసిన ప్రతిపక్షాలకు ఈ నీళ్ల వదలడం చెంపపెట్టు లాంటిదన్నారు. సీఎం కేసీఆర్ రైతు బిడ్డ కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో రైతుల కష్టాలు చూసి పట్టుదలతో ప్రాజెక్టలను కట్టారన్నారు. నాడు ప్రాజక్టులను అడ్డుకున్న ప్రతిపక్ష నాయకులే ఈ రోజు నీళ్ళ కోసం దరఖాస్తులు పెట్టుకున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమనేదానికి ఇదే నిదర్శనమన్నారు. ఇదే స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ దేశంలో అధికారంలోకి వచ్చి కిసాన్ సర్కార్ కోసం పాటు పడుతుందన్నారు. అనంతరం శ్రీగిరిపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ దాసరి అమరావతి, మండల పార్టీ అధ్యక్షులు బెండే మధు, సర్పంచులు విజయ, చంద్రమోహన్ రెడ్డి, నాయకులు గాడిపల్లి భాస్కర్, రవీందర్ రావు, రమేష్, కనకయ్య, కన్నా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిఫాం మొక్కల లక్ష్యాన్ని చేరుకునేలా పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్



నవతెలంగాణ-కొండపాక

ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకం లక్ష్యాన్ని చేరుకునేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలో ఆయిల్ ఫాం సాగుపై వ్యవసాయం ఉద్యానవన శాఖ అధికారులు, మండల ఎఓ, ఎడిఓ, ఎఈఓలతో జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్ర రైతులకు అత్యంత లాభదాయకంమైన పంటగా ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఈ సంవత్సర లక్ష్యాన్ని చేరుకునేలా మొక్కల పెంపకం జరగాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేలా ఆయిల్ ఫాం మొక్కలు పెంపకం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి డివిజన్, మండలం, క్లస్టర్ వారిగా ఇచ్చిన లక్ష్యాలను క్షేత్ర స్థాయిలో రైతులకు క్షుణ్ణంగా వివరించాలన్నారు. రైతుల్లో కలిగే భయాందోళనలను దూరం చేస్తే తప్పనిసరిగా పెద్ద, చిన్న, సన్న కారు రైతులు అయిల్ ఫాం పంటలను సాగు చేస్తారని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మన జిల్లాలో ఎపుగా ఎదిగిన ఆయిల్ ఫాం మొక్కలు ఉన్నాయి అవి ఇతర జిల్లాలకు పోకుండా ఏఈఓలు రైతులను ప్రేరేపించాలన్నారు. ప్రతి 15రోజులకోకసారి సమావేశాలు నిర్వహిస్తానని మలివిడత సమావేశంలో లక్ష్యాన్ని చేరుకునేలా పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రామలక్ష్మి, ఆయిల్ పేడ్ మెనెజర్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు వంద కోట్లు ఎప్పుడిస్తరు

- నిర్వాసితుల కిచ్చిన ముఖ్యమంత్రి హామీ నెరవేరేదెన్నడుఎప్పుడు
- పాలాభిషేకాలకే పరిమితమైన తుక్కాపూర్
- బూటకపు హామీలు ఇచ్చిన ఎంపీ, ఎమ్మెల్యే లను నిలదీయాలి
- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.



నవతెలంగాణ-తొగుట

మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు బకాయిలను చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని మహ అంటే వంద కోట్లే కదా ఇచ్చేయండి అన్న సీఎం కేసీఆర్ హామీ ఏమైందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో, దుబ్బాక ఆత్మ గౌరవ పాదయాత్రలో భాగంగా మూడవ రోజు ఎల్లారెడ్డిపేట, తుక్కాపూర్ గ్రామంలోని ప్రజల్ని కలుస్తూ వారి సమస్యల్ని తెలుసుకుంటూ పాదయాత్ర ముందుకు సాగారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరేళ్లుగా నిర్వాసితులకు రావాల్సిన బకాయిలను ఇవ్వకుండా జాప్యం చేయడం సరి కాదన్నారు. మల్లన్న సాగర్ ప్రారంభోత్సవం లో నిర్వాసితులకు వంద కోట్లే కదా అన్నా సీఎం హామీ నేటికి నెరవేరలేదని ఎద్దేవా చేశారు. నిర్వా సితులకు పరిహారాలు ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మూడో టిఎంసి భూ సేకరణ సమయంలో అప్పటి కలెక్టర్, ఎమ్మెల్యేలు తుక్కాపూర్ గ్రామ నిర్వాసితులకు 200 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పడం, ముఖ్యమంత్రి సభ అనంతరం ఎంపీ సైతం హామీ ఇచ్చారని, ఇరు పార్టీల నాయకులు పోటా పోటీగా పాలాభిషకాలు చేసి గ్రామస్థులను వారు మోసం చేశారని విమర్శించారు.ఏ తెలంగాణ కోసం యువకులు పోరాటం చేసారో, సబండ వర్గాలు రొడెక్కరో,ప్రజలు చేసిన పోరాటం అంత వృధా అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు రాక చదువుకున్న యువత నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు. దొంగ హామీలు ఇచ్చి మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన నాయకులను ఇంటికి పంపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, కొంగరి నరసింహులు, మైపాల్ రెడ్డి, విజయ పాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రేపక తిరుపతి, రమేష్, శ్రీనివాస్ గౌడ్, ఉప్పలయ్య, లింగాల కృష్ణ, బాల్ రెడ్డి, విష్ణు, బ్రెంకల స్వామి, గోపాల్, చిక్కుడు స్వామి, బొంబాయి ఎంకటి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ -గజ్వేల్

అర్హులందరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇండ్లు ఇవ్వాలని, స్థలం ఉన్న వారికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అంటించిన లబ్దిదారుల జాబితా అసమగ్రంగా ఉందని సమగ్రంగా సర్వే చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పట్టణంలో మొత్తం పూర్తిగా సమగ్రంగా సర్వే చేయకుండా కొంతమందికి మాత్రమే ఫోన్లు చేసి వారి ఇండ్లకు మాత్రమే పరిమితమై సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. అసలైన లబ్దిదారులు, ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులు గుడిసెల్లో ఉన్నవారు అందరిని , వివిధ కాలనీలో అద్దెలకుంటున్న పేదలను ఎంపిక చేయకుండా కొన్ని పేర్లు రాసి లబ్దదారుల జాబితాను ప్రకటించారన్నారు. ఫలితంగా పేదలకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. పట్టణంలో సుమారు పదివేల మందికి పైగా కుటుంబాలు స్థానికంగా అన్ని రకాలుగా ఆధారాలు కలిగి ఉండి అద్దెకు ఉంటున్నారన్నారు. ఇల్లు లేని పేదలందరికీ న్యాయం చేయాలని, సమగ్రంగా సర్వే చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎంపిక చేయాలని కోరారు.

గజ్వేల్‌లో డబుల్ బెడ్ రూమ్ జాబితాతో గడబిడ

- ఫిబ్రవరి 10 వరకు ఫిర్యాదులు తీసుకుంటాం: మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-గజ్వేల్

ఏడు సంవత్సరాల తర్వాత డబుల్ బెడ్ రూమ్ జాబితాను విడుదల చేస్తే ఏడ్చినట్టుంది. జాబితాలో తమ పేరు లేదని, తమకు ఇల్లు రాలేదని మహిళలు గడబిడ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 2014లో గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలుపొంది తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే గజ్వేల్‌లో బహిరంగ సభ పెట్టి ఐదువేల ఇళ్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలో సంగాపూర్ సమీపంలో 1250 డబుల్ బెడ్ రూమ్‌లను 2016లో నిర్మించారు. 2400 కుటుంబాలకు ఇందులో అవకాశం ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న వారు 13000 మందికి పైగా ఉన్నారు. రెవెన్యూ అధికారులు ఇతర జిల్లాల నుంచి వచ్చి ఏడు సంవత్సరాలలో రెండుసార్లు సర్వే చేశారు. అయినా అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ జాబితాలో చోటు దక్కలేదని కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ జాబితా ఏడేళ్లకు ఏడ్చినట్టే ఉందని దుమ్మెత్తి పోస్తున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మొత్తం 20 వార్డులు ఉండగా వార్డుల వారీగా మున్సిపల్ కార్యాలయం వద్ద డబుల్ బెడ్ రూమ్ జాబితాను అతికించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జాబితాను పరిశీలించుకున్న వాళ్లంతా వచ్చిన వారు సంతోషంతో, రానివారికి నిరాశతో ఇంటికి వెళ్లిపోయారు. ఆయా వార్డుల కౌన్సిలర్లతో వాగ్వివాదానికి దిగారు. అన్ని వార్డుల్లో తమ తమ పేర్లను పరిశీలించిన మహిళలు వారి వారి సామాజిక వర్గాలకు కౌన్సిల్ సభ్యులు వచ్చేలా చూసుకున్నారని విమర్శలు చేశారు. సీపీఐ (ఎం), కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, ప్రజా సంఘాల నాయకులు సైతం ఈ జాబితాపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

10వ తేది వరకు అభ్యంతరాలను స్వీకరిస్తాం

మున్సిపల్ కమిషనర్ విద్యాధర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ జాబితాను గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం నుంచి జారీ కావడంతో మున్సిపల్ కార్యాలయం వద్ద అతికించాం. డబుల్ బెడ్ రూమ్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి 10వ తేది వరకు మున్సిపల్ కార్యాలయం లేదా గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో అభ్యంతరాలతో కూడిన ఫిర్యాదులను తీసుకుంటామన్నారు. దీనిపై చర్చించి జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ముందుకు వెళ్తామన్నారు.

రేవంత్ రెడ్డి పాదయాత్రతో మంచి రోజులు



నవతెలంగాణ-సిద్దిపేట

ములుగు నుంచి ఈ నెల 6వ తేదిన ప్రారంభమయ్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్రతో మంచి రోజులు రానున్నయని ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారక్క దేవతల స్ఫూర్తితో పాదయాత్రతో వస్తున్నాడని, ఈ హాత్ సే హాత్ జోడో రేవంత్ రెడ్డి పాదయాత్ర మొదటి విడత 600 కిలోమీటర్లు సాగనున్నదన్నారు. పాదయాత్ర అన్ని జిల్లాల్లో కొనసాగుతుందన్నారు. ఎన్ఎస్‌యూఐ నాయకులు పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ

అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి సాయం



నవతెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ గౌరవ సభ్యులు, మిత్ర క్లబ్ మాజీ అధ్యక్షులు ధనుంజయ్, వేదశ్రీ దంపతుల సహకారంతో యశోద చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంకు క్వింటాల్ బియ్యం, పప్పు, నూనెపాకెట్లు, రవ్వ, అటుకులు, కూరగాయలు, బిస్కెట్లు పాకెట్స్, ఆడవాళ్లకు చీరలు, మగవారికి లుంగీ తువ్వాలలు అందజేసినట్లు అలయన్స్ తెలంగాణ కోఆర్డినేటర్ ఆత్మ రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనానికి పులిహోర, వృద్ధులకు కొంత నగదు సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా గవర్నర్ మోర్ అంజయ్య, మాజీ గవర్నర్ పెద్దివైకుంఠం, కూర అంజయ్య నల్ల శివానందం, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ మార్కండేయ దేవాలయ 60వ ప్రతిష్ట మహోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

మార్కండేయ దేవాలయ 60వ వార్షికోత్సవ ప్రతిష్ఠ మహోత్సవ సందర్భంగా మూడో రోజు నిర్వాహకులు ఏకాదశ రుద్రం, రుద్ర హవనం, పార్వతీ పరమేశ్వర కళ్యాణం, పూర్ణావతి, అవబృత స్నానం, ఋత్విక్సన్మానం, మహాదాశీర్వచనము,అన్నదానం, పార్వతి పరమేశ్వరుల రథోత్సవం ఘనంగా నిర్వహించారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి , ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతిథులను నిర్వాహకులు సన్మానించారు. పద్మశాలి సమాజం అధ్యక్షులు కాముని రాజేశం, ఉపాధ్యక్షులు అశోక్, శ్రీహరి, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, సహాయ కార్యదర్శి గుండు రవితేజ, కోశాధికారి శ్రీనివాస్, బాలకిషన్, బాలరాజు, ప్రసాద్, రాజ్ కోటి, శ్రీనివాస్, కొండరాజు, భాస్కర్, మధుసూదన్, డాక్టర్ సతీష్, జలజ పాల్గొన్నారు.

ప్రజలంతా సంతోషంగా ఉండాలి



నవతెలంగాణ-గజ్వేల్

రేణుకా ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ సంతోషంగా ఉండాలని నిరుపేదల ముఖాల్లో ఆనందం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో ఉన్న రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని వార్షికోత్సవ సందర్భంగా ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. మంత్రి హరీశ్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అందులో భాగంగా శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లోని స్వంత ఇల్లు లేకుండా ఉన్న నిరుపేదలకు డబల్ బెడ్ రూం ఇళ్ల జాబితా విడుదల చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలమణి శ్రీనివాస్ రెడ్డి, అర్చన శివ కుమార్, గౌడ సంఘం నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు ఆపన్న హస్తం

మానవత్వం చాటుకున్న ఇప్ప దయాకర్



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఆర్థిక ఇబ్బందులతో ఆడబిడ్డ వివాహం చేయడానికి ఇబ్బంది పడుతున్న కుటుంబానికి చేదోడుగా నిలిచి మానవత్వం చాటుకున్నారు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇప్ప దయాకర్. దౌల్తాబాద్ మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామానికి చెందిన మద్దెల నర్సయ్య సుగుణ కుమార్తె లావణ్య వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా ఉమ్మడి మండల వ్యాప్తంగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, దౌల్తాబాద్ పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ఆర్థిక సహాయాన్ని చేయడం జరుగుతుందన్నారు. సామాజిక సేవను యువత సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివ కుమార్ ఉప్ప సర్పంచ్ బాబు నల్ల శ్రీను, శ్రీకాంత్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నర్సింహులు, శ్రీనివాస్, శంకర్, మాజీ ఎంపీటీసీ స్వామి, సుధాకర్, కరుణాకర్, సుమన్ స్వామి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

కాల్వలకు గండి...పంట పొలాల మునక





నవతెలంగాణ-జోగిపేట

సింగూర్ కాల్వలకు గండ్లు పడి పంట పొలాలు మునిగిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల్వల గండ్లు పూడ్చి పంట పొలాల్ని కాపాడాలని అధికారుల్ని వేడుకుంటున్నారు. ఆందోల్ మండలంలోని చందంపేట నుంచి సైబన్‌పేట వైపు వెళ్తున్న సింగూరు కాల్వలో పూడిక పేరుకుపోయింది. పూడిక పేరుకుపోవడంతో పాటు చెట్ల పొదలు పెరిగి నీటి ప్రవాహం వత్తిడి పెరిగి పలు చోట్ల కాల్వకు గండ్లు పడ్డాయి. ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో రైతులు మునిగిన పంట పొలాలు, గండ్లు పడిన ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. పలు చోట్ల కాల్వకు గండి పడడంతో చందంపేట గ్రామంలో పంట పొలాలు ముంపుకు గురయ్యాయి. 50 ఎకరాల రబ సాగు చేసిన వరి, పత్తి, ఉల్లి, టమాట, వంకాయ పంటలు నీట మునిగాయి. అధికారులు వెంటనే కాల్వ గండ్లను పూడ్చడంతో పాటు పేరుకుపోయిన పూడికను తొలగించాలని రైతులు కోరుతున్నారు. పంటలకు నీటిని వదలడానికి కంట్రోల్ వాల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పొలాల్ని పరిశీలించిన ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతుల పొలాలు ముంపుకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు హనుమాన్‌దాస్, హరికృష్ణ, నర్సింహులు, కృష్ణ, శంకరయ్య, జోగినాథ్, మల్లేశం, జగ్గయ్య రాములు, సలీం, నర్సింహులు, యాదమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్నేహితుడి కూతురి వివాహానికి ఆర్థిక సహాయం



ఆదర్శంగా నిలిచిన స్నేహితులు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కరోనా మహమ్మారి రెండు సంవత్సరాలలో ఎన్నో కుటుంబాలలో విషాదాన్ని నింపింది. అదే సమయంలో తమతో పాటు చదువుకున్న స్నేహితుడు మృతి చెందగా అతని కూతురు వివాహం జరగడంతో ఆవివాహానికి ఆ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు అండగా నిలిచి సహాయాన్ని అందజేసి ఆదర్శంగా నిలిచారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో 1988 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేశారు. ఆ సంవత్సరంకు చెందిన అహోబిలం భాస్కర్ గత కొది సంవత్సరాలుగా హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో నివాసముంటున్నాడు. కరోనా మహమ్మారి ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. కాగా అదే కరోనా సమయంలో భాస్కర్ మృత్యువాత పడ్డాడు. ఆ సమయంలో తోటి స్నేహితులు ఎంతో విషాదం వ్యక్తం చేసినప్పటికి ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. తమతో పదవ తరగతి వరకు చదువుకుని మృతి చెందిన భాస్కర్ కూతురు ఉజ్వల వివాహం జరుగుతుండడంతో తోటి స్నేహితులంతా కలిసి ఔదార్యంతో ఐకమత్యాన్ని చాటుకున్నారు. ఎలాగైనా ఆ వివాహానికి చిన్న తోడ్పాటును అందించాలనే లక్ష్యంతో ఆ బ్యాచ్‌కు చెందిన గ్రూపులో మెసేజ్ చేయడంతో అందరూ స్పందించి తోచిన కాడికి ఆర్థిక సహాయం చేయడంతో సుమారు 63 వేల రూపాయలు జమచేసి హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో జరిగే వివాహానికి హజరై భాస్కర్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తమ భర్త చిన్న నాటి స్నేహితులు కూతురు వివాహానికి వచ్చి ఆర్థిక సహాయంచేయడంతో ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తమ తోటి స్నేహితుని కూతురు వివాహానికి తోడుగా నిలబడడంతో 1988వ పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఐకమత్యంలో ఆదర్శంగా నిలిచారు. ఈ వివాహానికి హజరైన వారిలో కొడిప్యాక నారాయణగుప్త, రాగిశెట్టి శ్రీనివాస్, రమేష్‌రెడ్డి, రామచంద్రం, సత్యనారాయణ, పురుషోత్తం, బొడ్డు శ్రీనివాస్, విద్యాసాగర్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో డీసీసీబీ సేవలు



నవతెలంగాణ-టేక్మాల్

ప్రజలకు అందుబాటులో డీసీసీబీ సేవలు ఉన్నాయని బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తంపులూరు గ్రామంలో కళాజాత ఆధ్వర్యంలో దృశ్య రూపకంగా, నృత్య రూపకంగా బ్యాంక్ అందిస్తున్న సేవలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. బ్యాంకు డిజిటల్ సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీతో రుణాలు అందించడం జరుగుతుందని చెప్పారు. డిపాజిట్ల వారోత్సవం కూడా నిర్వహించడం జరుగుతుందని, డీసీసీబీలో డిపాజిట్లు చేస్తే అధిక వడ్డీ వస్తుందని చెప్పారు. వ్యక్తిగత రుణాలు వ్యాపార రుణాల వంటివి అందుబాటులోకి వచ్చాయన్నారు. దీర్ఘకాలిక రుణాలు పొందిన వారు వాయిదాల పద్ధతిలో ప్రీమియంను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగయ్య, ఎంపీటీసీ భూమయ్య, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, బ్యాంక్ సిబ్బంది, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాలు



నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఈ నెల 4వ తేదీ నుంచి 8వ తేదీ బుధవారం వరకు ఐదు రోజులపాటు శ్రీ గండబేరుండ లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాల నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఉప్పలపు అశోక్, ఎంపీటీసీ శ్రీనివాస్ గుప్తాలు తెలిపారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలను ఐదు రోజులపాటు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 4 న శనివారం స్వామివారు పల్లకి సేవలో గుట్ట పైకి తీసుకెళ్లడం. ఐదున ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం. తీర్థప్రసాద 6న సోమవారం సత్యనారాయణ వ్రతాలు మొక్కులు తీర్చుకొనుట .గుమ్మడమ్మ ఆలయం వద్ద అగ్నిగుండాలు బండ్లు తిరుగుట. అంజమ్మ చరిత్ర భాగవతం 7న మంగళవారం పాచి బండ్లు తిరుగుట ఒగ్గు కథ తీర్థప్రసాద వితరణ. 8న బుధవారం గుట్టపై నుండి స్వామివారు పల్లకిలో గ్రామంలోకి తిరిగి వచ్చుట వంటి కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ ఉత్సవాలకు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హజరై శ్రీ గండభేరుండ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ఆయన కృపకు పాత్రులై ఈ జాతర ఉత్సవాలను విద్యావంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మయ్య ,వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వెంకటయ్య ,లక్ష్మీ నరసయ్య , నర్సింలు, దండు నారాయణ, కంజర్ల ఆంజనేయులు, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉద్యోగులు మెరుగైన సేవలు అందించాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

జిల్లా కేంద్ర గ్రంథాలయం మెదక్‌లో దొంతి చంద్రగౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మెదక్ సభ్యులు పడాల సిద్ధిరాములు, గుమ్మడి శ్రీనివాస్, పుట్టి విజయలక్ష్మి, వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్ రామేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి, మరియు జిల్లా పంచాయతీ అధికారి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ బడ్జెట్‌పై చర్చించి ఆమోదించినట్లు తెలిపారు. కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణమునకు నిధులు సమకూర్చుకొనుటకు చర్యలు తీసుకోవలసి ఉన్నదని అన్నారు. మధ్యాహ్నం జిల్లాలోని ఉద్యోగులందరికీ రివ్యూ మీటింగ్ నిర్వహించి ఉద్యోగుల సమస్యలు తెలుసుకుని వాటికి తగిన సహకారం అందిస్తామన్నారు. ఉద్యోగస్తులు విధులలో అలసత్వం ప్రవర్తించినట్లయితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. తదుపరి ఔట్సోర్సింగ్ ఉద్యోగిని కుమారుడు అనారోగ్యం కారణంగా ఖర్చులకు మెడికల్ రియంబర్స్మెంట్ లేనందున అధ్యక్షులు, కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులందరూ కలిసి మానవతా దృక్పథంతో సుమారు రూ.70 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సమావేశంలో నరేందర్ రెడ్డి, ఎం.శంకర్, సిహెచ్.గణేష్ , యాదగిరి, లక్ష్మయ్య, స్వామి, అర్చన, సుజాత, మురళి, అజీజ్, మమత, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి నగదు పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎడ్ల మల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. మల్లయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున ఇదే గ్రామానికి మంగు హరిహరరావు, మంగు ఫణి రాజులు మృతుని కుటుంబానికి రూ. 4 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే విధంగా నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బడె రాజయ్య, సానాదుల బాల పోచయ్య, అఫ్సిన్ నర్సింలు, సొప్పరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.